శాస్త్రయోనిత్వాత్ (3)

మహత ఋగ్వేదాదేః శాస్త్రస్యానేకవిద్యాస్థానోపబృంహితస్య ప్రదీపవత్సర్వార్థావద్యోతినస్సర్వజ్ఞకల్పస్య యోనిః కారణం బ్రహ్మ. న హీదృశస్య శాస్త్రస్య ఋగ్వేదాదిలక్షణస్య సర్వజ్ఞగుణాన్వితస్య సర్వజ్ఞాదన్యతస్సంభవోఽస్తి. యద్యద్విస్తరార్థం శాస్త్రం యస్మాత్పురుషవిశేషాత్సంభవతి, యథా వ్యాకరణాది

సర్వజ్ఞమని జెప్పబడిన విషయమునే దృఢముచేయుచు మూడవసూత్రము రచియింపబడినది.

శాస్త్రప్రమాణకమగుటచే బ్రహ్మమున కప్రమాణికత్వము లేదు. బ్రహ్మముయొక్క స్వరూపావగమనమునకు శాస్త్రము కారణము. [అనగా శాస్త్రముచేతనే బ్రహ్మమును దెలిసికొనదగునని యొకయర్థము. శాస్త్రమునకంతెకును, బ్రహ్మమే కారణమని సూత్రమునకు మఱియొకయర్థము.]

బ్రహ్మము శాస్త్ర కారణము.

మహాంతమగు ఋగ్యజుస్సామాథర్వణవేదరూపము, శిక్షా వ్యాకరణము, ఛందస్సు, జ్యోతిషము, నిరుక్తము, కల్పము, పురాణములు, న్యాయము, మీమాంస, ధర్మశాస్త్రము మొదలుగాగల యనేకవిద్యలచే నుపకృతమగు నర్థము గలిగినదియు, లౌకికవైదికములగు సర్వవిషయములను ప్రదీపమువలె ప్రకాశింప జేయునదియు, సర్వజ్ఞకల్పము నగు శాస్త్రమునకు, బ్రహ్మము కారణము [బ్రాహ్మముహూర్తమున ప్రారంభించి ప్రదోషమున సమాప్తముచేయవలసిన చాతుర్వర్ణ్యములు చాతురాశ్రమ్యములునగు నిత్య

పాణిన్యాదేర్జ్ఞేయైకదేశార్థమపి, స తతోఽప్యధికతరవిజ్ఞాన ఇతి ప్రసిద్ధం లోకే. కిము వక్తవ్యమనేకశాఖాభేదభిన్నస్య దేవతిర్యఙ్మనుష్యవర్ణాశ్రమాదిప్రవిభాగహేతోః ఋగ్వేదాద్యాఖ్యస్య సర్వజ్ఞానాకరస్యాప్రయత్నేనైవ లీలాన్యాయేన పురుషనిఃశ్వాసవద్య

నైమిత్తిక కామ్యకర్మపద్ధతులు బ్రహ్మతత్త్వము మొదలగు మహావిషయములను ఋగ్వేదాదిశాస్త్రము బోధించుటచే నది మహాంతమని చెప్పబడుచున్నది. శిక్షావ్యాకరణాద్యంగషట్కము యొక్కయు, పురాణాద్యుపాంగములయొక్కయు, సాహాయ్యముచే వేదార్థనిర్ణయము చేయబడుచున్నది. వేదాంతోపాంగములచే నిర్ణయింపబడిన యర్థము అనవబోధకము అస్పష్టబోధకముగాక సర్వార్థజాతము నవబోధించుచున్నది. కనుక శాస్త్రము సర్వజ్ఞసదృశమగుచున్నది. సర్వమును దెలిసినవాడు సర్వజ్ఞుడు. శాస్త్రముగూడ నతని వలెనే సర్వవిషయావగాహియగుటచే సర్వజ్ఞసదృశమనబడుచున్నది.]సర్వవిషయావగాహియగునిట్టి ఋగ్వేదాదిశాస్త్రము సర్వజ్ఞుడుదక్క మఱియొకనివలన సంభవముగాదు.

బ్రహ్మము సర్వజ్ఞము, సర్వశక్తిమంతము

విస్తృతమగు నర్థవిశేషముగలిగి జ్ఞేయములగు వ్యాకరణాదిశాస్త్రములలో నొక్కొక్కటి యొక్కొక్క పురుషునిచే బయలువెడలుచున్నది. శాస్త్రముకంటె శాస్త్రకర్త యధికతర విజ్ఞానముగలవాడు కావలెననుట లోకప్రసిద్ధము. [శాస్త్రమెంత విపులతరముగ రచియింపబడినను శాస్త్రముచే వివరించ

స్మాన్మహతో భూతాద్యోనేస్సంభవః 'అస్య మహతో భూతస్య నిశ్శ్వసితమేవైతద్యదృగ్వేదో యజుర్వేద స్సామవేద' (బృహ. 2-4-10) ఇత్యాది శ్రుతే స్తస్య మహతో భూతస్య నిరతిశయం సర్వజ్ఞత్వం సర్వశక్తిమత్త్వం చేతి।

దగని విషయములనేకములుగలవు. ఇక్షుక్షీరగుడాదులయొక్క మధురరసభేదము లనుభూతములయినను శబ్దముచే వానిని వర్ణించ సరస్వతికినిగూడ నలవిగాదు. శాస్త్రము జ్ఞాతవిషయముల విస్తరించగలదుగాని సమగ్రముగ జెప్పలేదు.] అనేక శాఖాభేదభిన్నము దేవపశుమనుష్య బ్రాహ్మణాదివర్ణ బ్రహ్మచర్యాద్యాశ్రమాది ప్రకృష్టమగు విభాగకారణము సర్వజ్ఞాననిధియునగు ఋగ్వేదాదిశాస్త్రము, పురుషనిశ్శ్వాసమువలె లీలాన్యాయమున నప్రయత్నముగ నేమహాభూత కారణమువలన బుట్టెనో యట్టి మహాభూతమునుగూర్చి యిక నేమిచెప్పవలెను! "ఈ ఋగ్వేదాదికమేది గలదో అది యంతయు నీమహాభూతముయొక్క విశ్వసితమగుచున్నది" (బృ 2-4-10) యనిశ్రుతి చెప్పుచున్నది. ఈశ్రుతిచేత బ్రహ్మముయొక్క సర్వజ్ఞత్వము సర్వశక్తిమత్త్వముగూడ చెప్పబడుచున్నది. [పురుషనిశ్వసితమువలె నామహాభూతమునుంచి అప్రయత్నముగ వేదములు వెలువడుటయే వానికతని 'కారణత్వము. అందుచే నవి యపౌరుషేయము లగుచున్నవి. అనగా పురుషాస్వాతం'త్ర్యమాత్రములని యర్థము. ఇట్లు వేదము లపౌరుషేయములు ప్రమాణములుగూడ నగుచున్నవి] శాస్త్రమునకు బ్రహ్మము కారణమగుచున్నది యనునర్థమున

అథవా యథోక్తమృగ్వేదాదిశాస్త్రం యోనిః కారణం ప్రమాణమస్య బ్రహ్మణో యథావత్స్వరూపావగమే. శాస్త్రాదేవ ప్రమాణాజ్జగతో జన్మాదికారణం బ్రహ్మాధిగమ్యత ఇత్యభిప్రాయః తచ్ఛాస్త్రముదాహృతం పూర్వసూత్రే — 'యతో వా ఇమాని భూతాని జాయంత' ఇత్యాది ।

పూ. పక్షీ : కిమర్థం తర్హీదం సూత్రం? యావతా పూర్వ సూత్రేణైవంజాతీయకం శాస్త్రముదాహరతా శాస్త్రయోనిత్వం

తృతీయసూత్రము మూడవ యధికరణ మగుచున్నది. దానికి "అస్యమహతో భూతస్య" యను వాక్యము విషయ వాక్యమగుచున్నది.

అ॥ ఇక నీసూత్రముయొక్క రెండవయర్థము ప్రవేశ పెట్టబడుచున్నది.

బ్రహ్మము శాస్త్రముచే తెలియుచున్నది.

లేదా యథోక్తమగు శాస్త్ర మీబ్రహ్మముయొక్క యథార్థమగు స్వరూపమును గ్రహించుటకు కారణమగుచున్నది. శాస్త్రమనుప్రమాణముచేతనే బ్రహ్మ జగత్తుయొక్క జన్మాదికారణ మని దెలియుచున్నది అనితాత్పర్యము.

"యతో వా ఇమాని భూతాని జాయన్తే" యని పూర్వ సూత్రమున నా శాస్త్రముదాహృతమయినది.

పూ. పక్షి: పూర్వసూత్రమునందే బ్రహ్మముయొక్క జగత్కారణత్వ ముదాహరించి నద్దాని శాస్త్రయోనిత్వము

బ్రహ్మణో దర్శితం ।

సిద్ధాంతి: ఉచ్యతే—తత్ర సూత్రాక్షరేణ విస్పష్టం శాస్త్రస్యానుపాదానాజ్జగతో జన్మాదిసూత్రేణ కేవలమనుమానముపన్యస్తమిత్యాశంక్యేత, తామాశంకాం నివర్తయితుం, సూత్రమిదం ప్రవవృతే—శాస్త్రయోనిత్వాదితి ।

ప్రదర్శింపబడుచుండగా తిరిగి యీసూత్రము నేల జెప్పవలెను?

సిద్ధాంతి : సూత్రాక్షరములచే శాస్త్రముయొక్క కారణత్వము స్పష్టముగ ననగ కంఠోక్తిగ గ్రహింపబడలేదు. కేవల మనుమానముచేతనే చెప్పబడుచున్నది యని శంక కలుగవచ్చును. అట్టిశంకను నివారించుటకై బ్రహ్మము శాస్త్రమే కారణముగా గలదని చెప్ప నీ సూత్రము ప్రవర్తించుచున్నది. ద్వితీయసూత్రమున [యతో వా ఇమాని భూతానీత్యాది వాక్యముచే బ్రహ్మమునకు జగద్యోనిత్వము స్పష్టముగ జెప్పబడుచున్నది. కాని బ్రహ్మము శాస్త్రముచే దెలియబడుచున్నదని స్పష్టముగ జెప్పబడుటలేదుగనుక నా విషయ మిచట స్పష్టముగ జెప్పబడుచున్నది. ఈ యర్థమున నీసూత్రము నాల్గవ యధికారణమగుచున్నది.]

(4) సమన్వయాధికరణమ్ సూ. 4

పూ.పక్షి: కథం పునర్బ్రహ్మణశ్శాస్త్ర ప్రమాణకత్వం? ఉచ్యతే– యావతా 'ఆమ్నాయస్య క్రియార్థత్వాదానర్థక్యమతదర్థానా' (జై.సూ. 1-2-1) మితిక్రియాపరత్వం శాస్త్రస్య ప్రదర్శితం. అతో వేదాంతానామానర్థక్య మక్రియార్థత్వాత్; కర్తృదేవతాదిప్రకాశనార్థత్వేన

సమన్వయాధికరణము

విషయవాక్యము - వేదాంతవాక్యములన్నియు
విశయము - అవి కర్తృపరములా లేక బ్రహ్మపరములా?
పూర్వ పక్షి - కర్తృపరములు.
సిద్ధాంతి - బ్రహ్మపరములు.

అవలోకనీయములగు ప్రమాణవాక్యములు :-

ఛాందో. 6-2-1; 6-8-7 8-7-1; 5-10-5; 8-12-1; 7-1-3 7-26-1; 3-18-1; 3-19-1; 4-3-1; 5-7; 8-1;
ఐత - 2-1-1-1
బృ - 2-5-19-2-4-13; 2-4-5; 1-4-7; 1-4-15; 2-4-5; 4-3-15; 4-2-4; 1-4-10; 3-1-9; 14-10; 7-5-19; 3-4-2; 2-4-6; 4-5-15; 4-4-12; 3-9-16-4-4-7.
ముండ - 2-2-11. 3-2-9; 2-2-8; 3-2-1;
కఠ - 1-2-21; 2-14; 1-3-11;
తైత్తి - 2-9
ఈశ - 7-9;
ప్రశ్న - 6-8.

అ॥ 'శాస్త్రము బ్రహ్మనుగూర్చి ప్రమాణముగాదని

వా క్రియావిధిశేషత్వం, ఉపాసనాదిక్రియాంతర విధానార్థత్వంవా!

తరువాతిసూత్రమునకు అవతారికరూపమున యొకయాక్షేపణ నుదాహరించుచున్నారు.

క్రియాపరములగు వేదములు నిష్క్రియమగు బ్రహ్మ మును బోధింపలేవు. (1) వేదమునకు క్రియాచరణమే ప్రయోజనమగుటచే క్రియలను బోధింపని వేదవాక్యము లనర్థకము లని శాస్త్రముయొక్క క్రియాపరత్వము ప్రదర్శింపబడుటవలన శాస్త్రము నిష్క్రియమగు బ్రహ్మనుగూర్చి ప్రమాణ మెట్లు కాగలదు? వేదాంతములు సిద్ధవస్తుబోధకములుగాని క్రియా పరములు గావుగనుక నవి నిష్ప్రయోజనములగుచున్నవి. (2) వేదాంతములు విధివాక్యసంబంధముచేతనే ప్రమాణ ములు కావలెను. [వేదాంతముల కప్రామాణ్యము సంభవింప కుండుటకై వాని కర్థవత్త్వము కల్పింపవలసివచ్చినచో] విధ్యుక్తకర్మల నాచరించు యజమానిస్వరూపమునుగాని దేవతాస్వరూపమునుగాని, ఫలస్వరూపమునుగాని ప్రకా శింపచేయుటచేతనో అట్లుకానిచో సన్నిహితమగు నుపాస నాదిక్రియాంతరముల విధించుటచేతనో వేదాంతవాక్య ములు క్రియావిధులతో సంబంధించి యుండుటవలననో ప్రయోజకములగుచున్నవి. [అనగా కర్మాచరణమును విధించు టయందే వేదవాక్యము లుపయోగించుచున్నవి. విధిపరములు గాని యితరవాక్యములు విధివాక్యములతో నేదోవిధముగా 'సంబంధము

వేదాంతములు విధులతో సంబంధించి యర్థవంతములు.

న హి పరినిష్ఠితవస్తుస్వరూపప్రతిపాదనం సంభవతి ; ప్రత్యక్షాదివిషయత్వాత్పరినిష్ఠితవస్తునః. తత్ప్రతిపాదనే చ హేయోపాదేయరహితే పురుషార్థాభావాత్. అత ఏవ 'సోఽరోదీ' దిత్యాదీనామానర్థక్యం మాభూదితి 'విధినాత్వేక వాక్యత్వాత్ స్తుత్యర్థేన విధీనాం స్యు'రితి (జై. సూ. 1-2-7) విధిస్తావకత్వేనార్థవత్త్వముక్తం. అత ఏవ మంత్రాణాం చ 'ఇషేత్వే' త్యాదీనాం క్రియాతత్సాధనాభిధాయకత్వేన కర్మసమవాయిత్వముక్తం.అతో న

గలిగియుండుటచేతనే యవి యర్థవంతములు కావలెను. వేదాంతవాక్యములు క్రియాపరములు గావుగనుక క్రియాపరములగు నితరవాక్యములకు పరిశిష్టములై యర్థవంతములగునుగాని, స్వతః ప్రామాణ్యము వానికి లేదు. "అహరహః సంధ్యాముపాసీత" ఇత్యాద్యుపాసనాపరములగు వాక్యములు గూడ విధిపరములగుటచే నర్థవంతము లయిన కావచ్చునని తాత్పర్యము. ఈయర్థమునే తరువాత వాక్యమున విస్తరించుచున్నారు. శాస్త్రమజ్ఞాతజ్ఞాపకము. సిద్ధమగు బ్రహ్మము ప్రమాణాంతరజ్ఞేయమగు విధినిషేధవిషయము గాదు. అందువలన వేదాంతములు పురుషార్థములుగావు.](౩)బ్రహ్మము సిద్ధవస్తువు. అట్టిదానినిగురించి చెప్పుట సాధ్యముగాదు. సిద్ధవస్తువు ప్రత్యక్షాదిప్రమాణములచేత దెలియనగును. సిద్ధవస్తువు విధివిషయమగు ప్రయత్నకార్యముచే బరిగ్రాహ్యముగాని నిషేధవాక్యముచే పరిత్యాజ్యముగాని గాదు. అట్టి సిద్ధవస్తువును ప్రతిపాదించుటవలన పురుషార్థము ఘటింపదు. [విధినిషేధవ్యాక్యఫలము పురుషార్థముగాని కేవలసిద్ధ

క్వచిదపి వేదవాక్యానాం విధిసంస్పర్శమంతరేణార్థవత్తా దృష్టోప పన్నా వా, న చ పరినిష్ఠితే వస్తుస్వరూపే విధిస్సంభవతి, క్రియా విషయత్వాద్విధేః. తస్మాత్కర్మాపేక్షితకర్తృదేవతాదిస్వరూప ప్రకాశనేన క్రియావిధిశేషత్వం వేదాంతానామ్. అథ ప్రకరణాం తరభయాన్నైతదభ్యుపగమ్యతే, తథాపి స్వవాక్యగతోపాసనాది కర్మపరత్వం. తస్మాన్న బ్రహ్మణశ్శాస్త్రయోనిత్వమితి ప్రాప్తే ఇదముచ్యతే ।

బ్రహ్మోపలబ్ధి పురుషార్థముగాదని పూర్వపక్షియభి ప్రాయము.]

అందువలననే క్రియాపరములుగాని 'సోఽరోదీత్-' అతడు యేడ్చెను, మొదలగు వాక్యముల కానర్థక్యము సంభ వింపకుండుటకై వానిని విధినిషేధవాక్యములతో జోడించి యేకవాక్యతను కల్పించుటచే యవి విధినిషేధవాక్యార్థము నకు స్తోత్రపరములనగా అర్థవాదములై అర్థవంతము లగు చున్నవి. (4) మంత్రములుగూడ క్రియలను వానిసాధనము లకు బోధించుచు ఇక విధివాక్యములు గాని ఇషేత్వా మొదలగు మంత్రవాక్యములుగూడ క్రియలను వానిసాధన ములను బోధించుటచే క్రియతో సంబంధించి యర్థవంతము లగుచున్నవి. వేదవాక్యములన్నియు విధితో నేదోవిధముగ సంబంధములేనిచో అర్థవంతములుకావు. అట్టివాక్యములు లభిం చుటలేదు. సిద్ధవస్తుస్వరూపమునందు విధి సంభవముగాదు. విధి క్రియను బోధించును. అందువలన కర్మకు సంబంధించిన యజమానుడు దేవత, ఫలము మొదలగువాని స్వరూపప్రకా

తత్తుసమన్వయాత్ (4)

తుశబ్దః పూర్వపక్షవ్యావృత్త్యర్థః. తద్బ్రహ్మ సర్వజ్ఞం సర్వశక్తి జగదుత్పత్తిస్థితిలయకారణం వేదాంతశాస్త్రాదేవావగమ్యతే. కథం? సమన్వయాత్. సర్వేషు హి వేదాంతేషు వాక్యాని తాత్పర్యేణైవ తస్యార్థస్య ప్రతిపాదకత్వేన సమనుగతాని. 'సదేవ సోమ్యే

శనము చేత వేదాంతములు క్రియను బోధించు విధుల కంగములగుచున్నవి. ఆత్మజ్ఞానప్రకరణమున వినబడు వేదాంతవాక్యములను విధిచోదితమగు కర్మప్రకరణమున నన్వయించుట కంగీకరింపనిచో స్వవాక్యవిషయమగు నుపాసనయందు వానికి తాత్పర్యమగుచున్నది. అందువలన శాస్త్రము బ్రహ్మమునుగూర్చి ప్రమాణముగాదు. [వేదమంతయు విధి, ప్రతిషేధము, అర్థవాదము, మంత్రములని నాల్గువిధములు. విధిప్రతిషేధములను బోధించు వాక్యములు సాక్షాత్ ప్రమాణములు. విధిప్రతిషేధబోధితములగు క్రియలనాచరించుట కుపయుక్తములగుటచే మంత్రములును, నట్టిక్రియలను స్తోత్రము చేయుటచే నర్థవాదములుగూడ ప్రమాణములగుచున్నవి. ఆతీరుననే వేదాంతవాక్యములకుగూడ విధిప్రతిషేధవాక్యములతో సంబంధము గలిగియుండినపుడే ప్రమాణములగును. కాని సిద్ధవస్తుమాత్రము బోధించినచో నవి నిరర్థకములగును. కనుక బ్రహ్మమునుగూర్చి యవి ప్రమాణములు గానేరవు.]

తు = పూర్వపక్షము నిలువ నేరదు. తత్ = ఆ బ్రహ్మము [శాస్త్రయోనియే యగుచున్నది. ఏలనన!] సమన్వయాత్ = వేదాంతవాక్యములన్నిటియొక్క తాత్పర్య

ఏమగ్ర ఆసీత్, ఏకమేవాద్వితీయం, (ఛాం. 6-2-1) ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్, (ఐత.2-1-1-1) తదేతత్బ్రహ్మాపూర్వ మనపరమనంతరమబాహ్యమయమాత్మా బ్రహ్మ సర్వానుభూః (బృహ 2-5-19) బ్రహ్మైవేదమమృతం పురస్తా' (ముండ 2-2-11)

మచటనే సమన్వయమగుటవలన!

వేదాంతములన్నిటికి బ్రహ్మమునందు సమన్వయము

[1] బ్రహ్మకు శాస్త్రయోనిత్వము నాక్షేపించుట సహేతుకముగాదని తుశబ్దముచేత్రోసి వేయబడుచున్నది. సర్వజ్ఞము, సర్వశక్తిమంతము, జగదుత్పత్తిస్థితిలయ కారణమునగు బ్రహ్మము వేదాంత శాస్త్రమునలననే దెలియవచ్చుచున్నది. ఎట్లన! వేదాంతవాక్యములన్నియు బ్రహ్మమునందే సమన్వయమగుచున్నవి. వేదాన్తములన్నిటియందు వినబడు వాక్యములు బ్రహ్మమును తాత్పర్యముచేత ప్రతిపాదించుచున్నట్లు దెలియవచ్చుచున్నవి. ఆవాక్యము లెవ్వియన (అ) ఓయి ప్రియదర్శనా! పరిదృశ్యమానమగు నీజగత్తంతయు సృష్టికి బూర్వము, స్వగతభేదరహితము, సజాతీయ భేదరహితము, విజాతీయభేదరహితమునగు సత్పదార్థముగ నుండెను. (ఛాం6-2-1) (ఆ) పరిదృశ్యమానమగు నీజగత్తు సృష్టికిపూర్వము భేదత్రయశూన్యము నొక్కటియునగు ఆత్మ మాత్రముగనుండెను. (ఐత2-1-1-1) (ఇ) ఆయీబ్రహ్మము కారణరహితము, కార్యరహితము, అంతరరహితము, బాహ్య రహితము, సర్వసాక్షిభూతమునగు నీయాత్మయే బ్రహ్మము (బృ2-5-10) (ఈ) మనయెదుట పరిదృశ్యమానమగు జగత్తు

దిత్యాదీని. న చ తద్గతానాం పదానాం బ్రహ్మస్వరూపవిషయే
నిశ్చితే సమన్వయే ఽవగమ్యమానేఽర్థాంతరకల్పనా యుక్తా,
శ్రుతహాన్యశ్రుతకల్పనాప్రసంగాత్. న చ తేషాం కర్తృదేవతాది
స్వరూపప్రతిపాదనపరతాఽవసీయతే, 'తత్కేన కం పశ్యే'
(బృహ. 2-4-13) దిత్యాదిక్రియాకారకఫలనిరాకరణశ్రుతేః. న చ
పరినిష్ఠితవస్తుస్వరూపత్వేఽపి ప్రత్యక్షాదివిషయత్వం. 'తత్త్వమసీ'
తి (ఛాందో 6-8-7) బ్రహ్మాత్మభావస్య శాస్త్రమంతరేణానవగమ్య
మానత్వాత్. యత్తు హేయోపాదేయరహితత్వాదుపదేశానర్థక్య
మితి. నైష దోషః హేయోపాదేయశూన్యబ్రహ్మాత్మావగమాదేవ
సర్వక్లేశప్రహాణాత్పురుషార్థసిద్ధేః. దేవతాదిప్రతిపాదనస్య తు

కారణరహితమగు బ్రహ్మమే (ముండ 2-2-11) [ఇట్లు నాలుగు
వేదములలోను] బ్రహ్మప్రతిపాదకములగు వాక్యములు విన
వచ్చుచున్నవి. [2] ఈ వాక్యములలో వినబడుచున్న పదములకు
బ్రహ్మస్వరూపవిషయమై నిశ్చితమగు సమన్వయము ద్యోతి
తమగుచుండగ వానికి మఱియొక యర్థకల్పనము యుక్తము
గాదు. అట్లు చేయుటవలన ప్రత్యక్షరముగ తెలియవచ్చుచున్న
యర్థపరిత్యాగము అశ్రుతమైన యర్థపరిగ్రహణమును సంభ
వించును. [3] వేదాంతవాక్యములు కర్తృదేవతాదిస్వరూపప్రతి
పాదకములని చెప్పవీలులేదు. 'దేనిని దేనిచేత చూడవల

వేదాంతములు క్రియాదులను నిరాకరించుచున్నవి.

యును?' అని (బృ. 2-4-13) శ్రుతి పలుకు
చున్నది [ఆత్మజ్ఞానము గలిగినపుడు సర్వ
మాత్మభూతమగుటచే చూచువాడు చూడ
బడునది, చూచుసాధనము మొదలగు భేదము

స్వవాక్యగతోపాసనార్థత్వేఽపి న కశ్చిద్విరోధః. నతు తథా బ్రహ్మణ ఉపాసనావిధిశేషత్వం సంభవతి, ఏకత్వే హేయోపాదేయశూన్యతయా క్రియాకారకాదిద్వైతవిజ్ఞానోపమర్దోపపత్తేః. నహి బ్రహ్మైకత్వవిజ్ఞానేనోన్మథితస్య ద్వైతవిజ్ఞానస్య పునర్యేత స్సంభవోఽస్తి.యేనోపాసనావిధిశేషత్వం బ్రహ్మణః ప్రతిపాద్యేత.

సమసిపోవుచున్నదని యీశ్రుతి తాత్పర్యము.] కనుక వేదాంతములు విభిన్నములగు కర్తృదేవతాఫలములను బోధించుచున్నవనుటకు శక్యముగాదు. [4] మీదుమిక్కిలి వాని నాశనమును బోధించుచున్నది గనుక నవి విధి కంగములు కానేరవు. [5] బ్రహ్మము సిద్ధవస్తుస్వరూపమయినను ఘటపటాదులవలె ప్రత్యక్షవిషయము గాదు. 'ఆ పరబ్రహ్మమే నీవు అయి యున్నావు.' (ఛాం 6-8-7) అని జీవబ్రహ్మైక్యమును బోధించు శాస్త్రము లేనియెడల బ్రహ్మము తెలియరాదు.

శాస్త్రముచేతనే బ్రహ్మము తెలియగలదు.

[6] బ్రహ్మము పరిత్యాజ్యము పరిగ్రాహ్యము గూడ గాదు గనుక దానియుపదేశ మనర్థక మనుట యొక్క దోషము కాదు. పరిత్యాజ్యము పరిగ్రాహ్యము కానట్టియు ఆత్మకంటె భిన్నము కానట్టియు బ్రహ్మను దెలిసికొనుటవలననే సర్వక్లేశనాశనము అందువలన పురుషార్థసిద్ధియు గలుగుచున్నది. [బ్రహ్మము ఆత్మస్వరూప మగుటవలన పరిగ్రాహ్యముగాని పరిత్యాజ్యముగాని గాదు. 'సాక్షాత్కా

బ్రహ్మముపాసనావిధికి అంగము కాదు.

యద్యప్యన్యత్ర వేదవాక్యానాం విధిసంస్పర్శ మన్తరేణ ప్రామాణత్వం న దృష్టం, తథాప్యాత్మవిజ్ఞానస్య ఫలపర్యంతత్వాత్ న తద్విషయస్య శాస్త్రస్య ప్రామాణ్యం శక్యం ప్రత్యాఖ్యాతుం. న చానుమానగమ్యం శాస్త్రప్రామాణ్యం యేనాన్యత్ర

ర్యమగు బ్రహ్మాత్మజ్ఞానముచేతనే దుఃఖకారణములగు సమస్తక్లేశములు నశించి దుఃఖనివృత్తి సుఖావాప్తిరూపమగు పురుషార్థసిద్ధి గలుగును. కావున అట్టి యుపదేశము ప్రయోజనకారి యగుచున్నది. ఆత్మేత్యేవోపాసీత యనుమొదలగు వేదాంతములయందు కనిపించు] దేవతాప్రతిపాదకములగు వాక్యము లుపాసలను బోధించినంతమాత్రముచేత విరోధ మేమియు లేదు. దేవతాదు లుపాసన కంగములయినట్లు బ్రహ్మ ముపాసనమున కంగము కానేరదు. బ్రహ్మముయొక్క యేకత్వము సిద్ధించుటచేతను హేయముగాని యుపాదేయముగాని అగు వస్త్వంతరము లేకపోవుటచేతను క్రియ కారకము కర్త మొదలగు ద్వైతజ్ఞానము నశించుచున్నది. ద్వైతవిజ్ఞాన మొకపర్యాయ మేకత్వవిజ్ఞానముచే నుపమర్దితమైనచో నది కాలాంతరమున దిరిగి గలుగనేరదు. కనుక బ్రహ్మ ముపాసనావిధికి అంగమగుట సంభవింపనేరదు. [7] వేదవాక్యములకు కర్మకాండయందు విధిసంబంధములేక ప్రామాణ్యము కాన్పింపకుండు గాక. అయినను ఆత్మవిజ్ఞానమునకు సంపూర్ణఫలము పర్యవసానమగుటవలన, దానిని బోధించు శాస్త్రముయొక్క ప్రామాణ్యమును నిరాకరించుట

దృష్టం. నిదర్శనమపేక్షేత. తస్మాత్సిద్ధం బ్రహ్మణశ్శాస్త్రప్రమాణకత్వం ।

శక్యము గాదు. [8] బ్రహ్మవిషయక శాస్త్రప్రామాణ్యము అనుమాన ప్రమాణముచే సాధింపశక్యము కాదు. [బ్రహ్మము ఇంద్రియములచే వేద్యము కాదు.] అనుమాన ప్రమాణము ప్రత్యక్షముగ కాన్పించు దృష్టాంతమును కోరును. [వంటయింటియందు ధూమమును దాని నెడబాయని వహ్నిని ప్రత్యక్షముగ చూచుచున్నాము, పర్వతముమీద ధూమమును చూచి ఈ దృష్టాంతిముచే అచటవహ్నియున్నదని యూహించుచున్నాము. అనుమాన ప్రమాణము ప్రత్యక్షము నాధారము చేసికొని యున్నది.] అందువలన బ్రహ్మమునుగూర్చి శాస్త్రమే ప్రమాణము. [శాస్త్రము స్వతఃప్రమాణము. అది యితరప్రమాణములను కోరదు. ఇతరప్రమాణములచే తెలియరానిదియు అసందిగ్ధమునగు జ్ఞానము నుపదేశించుటచే శాస్త్రప్రమాణములకు ప్రమాణత్వము సిద్ధించును.]

అ॥ వేదవాక్యములన్నియు క్రియాపరములు లేక కర్తృదేవతాదిప్రకాశనములై క్రియావిధిశేషములు లేక ఉపాసనాదివిధానాంతరపరములు, లేక సర్థవాదలు లేక యేదోయొకవిధముగ క్రియాసంస్పర్శవంతములై యర్థవంతములు ప్రమాణములు నగుచున్నవి. వేదాంతములు హేయోపాదేయముగాని సిద్ధవస్తుపరములగుటచే ప్రమాణములుగానేరవని చేయబడిన పూర్వపక్షమునకు సమాధానము చెప్పబడినది.

పూ.పక్షీ: అత్రాపరే ప్రత్యవతిష్ఠంతే పునరాగతవంతః, యద్యపి శాస్త్రప్రమాణకం బ్రహ్మ తథాపి ప్రతిపత్తివిధివిషయతయైవ శాస్త్రేణ బ్రహ్మ సమర్ప్యతే, యథా యూపాహవనీయాదీన్యలౌకికాన్యపి విధిశేషతయా శాస్త్రేణ సమర్ప్యంతే తద్వత్. కుత ఏతత్? ప్రవృత్తినివృత్తిపరత్వాచ్ఛాస్త్రస్య. తథాహి; శాస్త్రతాత్పర్యవిదామనుక్రమణం. 'దృష్టో హి తస్యార్థః కర్మావబోధనం నామే'తి; చోదనేతి క్రియాయాః ప్రవర్తకం తస్య జ్ఞానముపదేశః. (జై సూ 1-1-5) 'తద్భూతానాం క్రియార్థేన సమామ్నాయః' (జై సూ 1-1-5) ఆమ్నా

ఇచట మఱికొందఱు తిరిగి అడ్డువచ్చుచున్నారు.

పూ.పక్షి: బ్రహ్మమును తెలియుటకు శాస్త్రమే ప్రమాణము కావచ్చును. (1) కాని బ్రహ్మము విధికి విషయమగు కార్యముచే సాధింపదగినది యని ఆ శాస్త్రమే చూపుచున్నది. యజ్ఞపశువును కట్టివేయు యూపస్తంభము, హోమముచేయు నాహవనీయము మొదలగు అలౌకిక విషయములు శాస్త్రముచేత 'సోమేన యజేత' 'దధ్నా జుహుయాత్' మొదలగు విధివాక్యముల కంగములుగ తెలియ చేయబడుచున్నవి. [యజ్ఞమునందు పశువును కట్టివేయు యూపస్తంభమును చండ్రికర్రతో నెనిమిదిపలకలు గలదానిగ జేయవలయునని 'యూపనిర్మాణరూపమగు నలౌకికక్రియ యజేత యనువిధిబోధిత యజనక్రియ కంగముగ శాస్త్రముచే బోధింపబడుచున్నది.]

శాస్త్రము బ్రహ్మమును విధికి అంగముగ చెప్పుచున్నది.

యస్య క్రియార్థత్వాదానర్థక్యమతదర్థానా' మితిచ. (జైసూ1-2-1) అతః పురుషం క్వచిద్విషయవిశేషే ప్రవర్తయేత్ కుతశ్చిద్విషయవిశేషాన్ని వర్తయచ్చార్థవచ్ఛాస్త్రం, తచ్ఛేషతయాచాన్యదుపయుక్తం; తత్సామాన్యాద్వేదాంతానామపి తథైవార్థవత్త్వం స్యాత్. సతిచ విధిపరత్వే. యథా స్వర్గాదికామస్యాగ్నిహోత్రాది

అంగములనే బ్రహ్మముగూడ నుపాసనాంగముగ శాస్త్రముచేత. బోధింపబడుచున్నది. ఇందుకు కారణమేమన పురుషుని ఒక దానినిగూర్చి ప్రవర్తింపచేయుటయో మరియొక దానినుండి నివర్తింపజేయుటయో శాస్త్రముయొక్క ప్రయోజనము. శాస్త్రతాత్పర్యమును గుర్తెఱింగిన వారిట్లు బల్కుచున్నారు. (1) కర్మను బోధించుటయే శాస్త్రముయొక్క ప్రయోజనముగ కాన్పించుచున్నది. (2) చోదన యనగా మనుజుని క్రియయందు ప్రవర్తింపజేయు వచనము. (3) కర్మను దెలిసికొనుటయే వేదముయొక్క యుపదేశము. (4) వేదమునందు దెలియవచ్చెడి సిద్ధవస్తువులకు క్రియయందు వినియోగమగుటయె ప్రయోజనము. (5) వేదము క్రియయే ప్రయోజనముగా గలదియగుటవలన క్రియనుబోధింపని వేదవాక్యములర్థములేనివి యగుచున్నవి. కనుక శాస్త్రము పురుషుని యేదోయొక విషయమునందు ప్రవేశపెట్టియో మరియొక విషయమునుంచి నివర్తింపచేసియో ' యర్థవంతమగుచున్నది. (2) అర్థవాదలు మొదలగు నితరవాక్యములు విధినిషేధవాక్యముల కంగములయి యర్థవంతములగుచున్నవి. వేదాంతములుగూడ శాస్త్రమే యగుటచే విధినిషేధ పూర్వకముగ

సాధనం విధీయతే, ఏవమమృతత్వకామస్య బ్రహ్మజ్ఞానం విధీయత ఇతియుక్తం।

మాధ్యమిక: నన్విహ జిజ్ఞాస్యవైలక్షణ్యముక్తం, కర్మకాండే భవ్యోధర్మో జిజ్ఞాస్యః, ఇహ తు భూతం బ్రహ్మ నిత్యనిర్వృత్తం జిజ్ఞాస్యమితి. తత్ర ధర్మజ్ఞానఫలాదనుష్ఠానాపేక్షాద్విలక్షణం బ్రహ్మజ్ఞానఫలం భవితుమర్హతి।

పూ.పక్షీ: నార్హత్యేవం భవితుం.కార్యవిధియుక్తస్యైవ బ్రహ్మణః

గాని యట్టివాక్యముల కంగములగుటచేతగాని యర్థవంతములు గావలయును. వేదాంతములకుగూడ విధిపరత్వ మీవిధమున సంభవించుచుండగా, స్వర్గాదికామున కగ్నిహోత్రాదిసాధనము విధివాక్యములచే విధింపబడినట్లు అమృతత్వకామునికి బ్రహ్మజ్ఞానము వేదాన్తములచే విధింపబడుచున్నదని చెప్పుట యుక్తమే యగుచున్నది.

మాధ్యమికుడు: కర్మాచరణానంతర ముత్పన్నము గాగల ధర్మము కర్మకాండమునందు జిజ్ఞాస్యము. సిద్ధము నిత్యమునగు బ్రహ్మము వేదాంతములయందు జిజ్ఞాస్యము. క్రియాచరణము నపేక్షించు ధర్మజ్ఞానఫలముకంటె బ్రహ్మజ్ఞానఫలము విలక్షణము కాదగునుగదా! [బ్రహ్మజ్ఞానఫలము ధర్మజ్ఞానఫలముకంటె నత్యంతము విలక్షణము. బ్రహ్మజ్ఞానమును బోధించు వేదాంతములు విధినిషేధవాక్యములతో నెట్లు సంబంధింపగలవు?]

పూ. పక్షి: (౩) ధర్మబ్రహ్మజిజ్ఞాసలు విలక్షణములు గానేరవు. ఏలనన వేదాంతవాక్యములు క్రియాబోధకములగు

ప్రతిపాద్యమానత్వాత్ 'ఆత్మావారే ద్రష్టవ్యః (బృహ. 2-4-5) య ఆత్మాఽపహతపాప్మా సోఽన్వేష్టవ్యస్స విజిజ్ఞాసితవ్యః (ఛాందో 8-7-1) ఆత్మేత్యేవోపాసీత (బృహ 1-4-1) ఆత్మానమేవ లోకముపాసీత (బృహ. 1-4-6) బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతి' (ముండ. 3-2-9) త్యాదిషు హి విధానేషు సత్సు 'కోఽసావాత్మా? కిం బ్రహ్మే" త్యాకాంక్షాయాం, తత్స్వరూపసమర్పణేన సర్వే

విధులతో సంబంధించియే బ్రహ్మమును బోధించుచున్నవి. 'ప్రియురాలవగు నో మైత్రేయీ! ఆత్మద్రష్టవ్యము(బృ.2-4-5) అపహతమైన పాపముగల ఆయాత్మ అన్వేష్టవ్యము; విజిజ్ఞాసితవ్యముయని యుపాసింపదగినది.' (ఛాం.8-7-1) లోకమాత్మయని యుపాసింపవలెను. (బృ. 1-4-15) బ్రహ్మను దెలిసికొనినవాడు బ్రహ్మయగుచున్నాడు. (ముం. 3-2-9) ఇట్టి బ్రహ్మోపాసనావిధానములు గలవు. ఉపాస్యమగు నీ యాత్మ యెట్టిది? ఆ బ్రహ్మమెట్టిది? యని యాకాంక్ష కలుగుచుండగ బ్రహ్మము నిత్యము, సర్వజ్ఞము సర్వగతము, నిత్యతృప్తము నిత్యశుద్ధబుద్ధముక్త స్వభావము, జిజ్ఞాస్యము, అనందము అను మొదలగు వేదాంతవాక్యము లాత్మబ్రహ్మస్వరూపప్రదర్శనము చేయుటయందుపయుక్తములగుచున్నవి. అట్టి బ్రహ్మము నుపాసించుటచే నదృష్టము శాస్త్రదృష్టమునగు మోక్షఫలము గలుగుచున్నవి. [పై వాక్యములయందు వినబడుచున్న ద్రష్టవ్యః అన్వేష్టవ్యః విజిజ్ఞాసితవ్యః అను మొదలగు క్రియాపదములన్నియు బ్రహ్మమును దెలిసికొనవలసినది ఉపాసింపవలసినదియని క్రియారూపములగు విధివాక్యములచే 'బ్రహ్మజ్ఞాన

వేదాంతా ఉపయుక్తాః. "నిత్యస్సర్వజ్ఞస్సర్వగతో నిత్యతృప్తో నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావో విజ్ఞానమానందం బ్రహ్మే"త్యేవమాదయః. తదుపాసనాచ్చ శాస్త్రదృష్టో మోక్షః ఫలం భవిష్యతి, కర్తవ్యవిధ్యననుప్రవేశేతు వస్తుమాత్రకథనే హానోపాదానాసంభవాత్. "సప్తద్వీపా వసుమతీ రాజాసౌగచ్ఛతీ" త్యాదివాక్యవద్వే

ముును నియోగించుచున్నవి. ఈవాక్యములను వినినపుడు విధ్యుక్తమయిన బ్రహ్మస్వరూప మెట్టిదియని యాకాంక్ష కలుగుచున్నది. అట్టి యాకాంక్షకు సమాధానముగ నుపాస్య బ్రహ్మస్వరూపమును వేదాంతములు ప్రదర్శించుచున్నవి. ఇట్లు ప్రదర్శింపబడిన బ్రహ్మము నుపాసించుటచే నితరసాధములచే దెలియనట్టియు, శాస్త్రైకవేద్యమగునట్టియు మోక్షఫలము లభించుచున్నది. ఈవిధముగ బ్రహ్మము శాస్త్రదృష్టము. అద్దాని యుపాసనము వేదాంతవాక్యములచే విధింపబడుటవలన వేదాంతములన్నియు విధిపరము లగుచున్నవనియు, బ్రహ్మస్వరూప సమర్పణపరములగుచు విధిక్రియావిరహితములగు వేదాంతవాక్యము లన్నియు బ్రహ్మస్తోత్రపరములగునర్థవాదము లనియు పూర్వపక్షి తాత్పర్యము.]

(4) విధిరూపము గాక బ్రహ్మ మున్నదియని సిద్ధవస్తువు మాత్రముగ వేదాంతములు చెప్పినచో దానిని ప్రరిగ్రహించుటకుగాని పరిత్యజించుటకుగాని అవకాశము లేదు. వసుమతి సప్తద్వీపపరిమితము, ఈ రాజు వెళ్లుచున్నాడని యథాస్థితి కథనముచేత నేమియు ప్రయోజనము లేనట్లే బ్రహ్మము యొక్క

కేవలవస్తు జ్ఞానము నిష్ప్రయోజనము

దాంతవాక్యానామానర్థక్యమేవ స్యాత్ ।

సిద్ధాంతీ: నను వస్తుమాత్రకథనేఽపి "రజ్జురియం నాయం సర్పః" ఇత్యాదౌ భ్రాంతిజనితభీతినివర్తనేనార్థవత్త్వం దృష్టం: తథైవ సంసార్యాత్మవస్తుకథనేన సంసారిత్వభ్రాంతినివర్తనేనార్థవత్త్వం స్యాత్ ।

పూ.పక్షీ: స్యాదేతదేవం, యది రజ్జుస్వరూపశ్రవణమాత్రేణైవ సర్పభ్రాంతిర్నివర్తతే తథా సంసారిత్వభ్రాంతిః బ్రహ్మస్వరూపశ్రవణమాత్రేణ నివర్తేత; న తు నివర్తతే. శ్రుతబ్రహ్మణోఽపి

వస్తుత్వకథనమాత్రముచేత వేదాంతవాక్యములు నిరర్థకములే కావలసివచ్చును.

సిద్ధాంతి – ఇది త్రాడుగాని సర్పముగాదని యథార్థస్థితిని చెప్పినంతమాత్రముచేతనే సర్పభ్రాంతి వలన గలిగిన భయము నివర్తించుటచే నావాక్య మర్థవంతమయినట్లు యథాస్థితిని చెప్పు వేదాంతి వాక్యములుగూడ నర్థవంతములు గావచ్చునుగదా.

పూ.పక్షి : అట్లుగాదు. (౫) రజ్జుస్వరూపశ్రవణమువలన సర్పభ్రాంతి యుపగతమయినట్లు బ్రహ్మాత్మస్వరూపశ్రవణమాత్రముచే నాత్మ సంసారియను భ్రాంతిజ్ఞానము నివర్తించినచో వస్తుగతిని బోధించు వేదాంతవాక్యము లర్థవంతములుగావచ్చును. కాని యట్లు సంసారిత్వజ్ఞానము నివర్తించుటలేదు. బ్రహ్మమునుగూర్చి శ్రవణము చేసినవారుగూడ పూర్వమువలెనే సుఖదుఃఖాది సంసారిధర్మము ననుభవిం

యథాపూర్వం సుఖదుఃఖాదిసంసారధర్మదర్శనాత్. "శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్య (బృహ. 2-4 5) ఇతి చ శ్రవణోత్తరకాలయోర్మనననిదిధ్యాసనయోర్దర్శనాత్. తస్మాత్ప్రతిపత్తివిధివిషయతయైవ శాస్త్రప్రమాణకం బ్రహ్మాభ్యుపగంతవ్యమితి ।

సిద్ధాంతీ : అత్రాభిధీయతే. కర్మబ్రహ్మవిద్యాఫల యోర్వై

చుట కాన్పించుచున్నది. (6) శ్రవణము చేయదగినది, మననము చేయదగినది, నిధిధ్యాసనము చేయదగినది యని సంసార భ్రమ నివారణమునకుగాను, శ్రవణము చేసినతరువాత, మననము, నిధిధ్యాసము చేయవలసియున్నట్లు విధి కాన్పించుచున్నది. అందువలన శాస్త్రప్రమాణకమగు బ్రహ్మము విధి విషయమగు క్రియచేతనే సాధ్యమగుచున్నదియని అంగీకరించవలెను. [రజ్జుసర్పభ్రాంతివలెనే సంసారిత్వభ్రాంతి శ్రవణమాత్రముచేతనే నివర్తింపనేరదు. శ్రవణానంతరము మనన నిధిధ్యాసనములు చేయవలసియున్నది. కేవలశబ్దములు ఫలకారులు కావు. శబ్దమునసుసరించి కార్యప్రవృత్తి యున్నపుడే ఫలము లభించును. శ్రవణమననాదికార్యముచేతనే బ్రహ్మము లభించును. బ్రహ్మోపలబ్ధిరూపమగు ఫలమునుపదేశించు ద్రష్టవ్యశబ్దము విధివిషయము. శ్రోతవ్యాది పదములు ద్రష్టవ్యవిధి కంగములగుచున్నవి. కనుక వేదాంతములన్నియు విధిపరము లగుచున్నవి].

అ. ఇందుకు సమాధానము –

సిద్ధాంతి — ఇందు కిట్లు చెప్పుదుము. పుణ్యాపుణ్య

లక్షణ్యాత్. శారీరం వాచికం మానసం చ కర్మ శ్రుతిస్మృతి ప్రసిద్ధం ధర్మాఖ్యం యద్విషయా జిజ్ఞాసా, "అథాతో 'ధర్మజిజ్ఞాసే"తి (జై. సూ. 1-1-1) సూత్రితా. అధర్మోఽపి హింసాదికః ప్రతిషేధచోదనాలక్షణత్వాజ్జిజ్ఞాస్యపరిహారాయ. తయోశ్చోదనాలక్షణయో

విధికి అంగమగు మోక్షము నిత్యముగాదు

కర్మఫలములు సుఖదుఃఖములు. అవిద్యాపనయన మాత్రముచే నావిర్భూతము, బ్రహ్మవిద్యాఫలము, నిత్యమునగు నిఃశ్రేయస్సు—(1)ఇవి రెండును విలక్షణములు. శరీరసంబద్ధము వాక్సంబద్ధము మనస్సంబద్ధము శ్రుతిస్మృతిప్రతిపాదితము నగు కర్మ ధర్మమనిపించుకొనును. అథాతో ధర్మజిజ్ఞాసా యను జైమిని ప్రథమసూత్రిమున కిట్టి ధర్మమే జిజ్ఞాసావిషయమగుచున్నది. హింస చౌర్యము మొదలగు నధర్మకార్యములకుగూడ ప్రతిషేధాత్మకమగు చోదనయే స్వరూపమగుటంజేసి యవి పరిహార్యములై జిజ్ఞాస్యము లగుచున్నవి. [అథ = స్వాధ్యాయానంతరము, అతః = కారణ ముండుటవలన ఆచరణముకొరకు ధర్మజిజ్ఞాసా = ధర్మముయొక్క జిజ్ఞాసయనియు, అథ అతః = స్వాధ్యాయానంతరము, కారణ ముండుటవలన పరిహారార్థము, అధర్మ జిజ్ఞాసా = అధర్మముయొక్క జిజ్ఞాసయనియు, ధర్మాధర్మముల రెండింటియొక్క జిజ్ఞాసయు పై జైమినిసూత్రమున చోదనారూపమున విధింపబడుచున్నవి.] చోదనారూపములును అర్థానర్థరూపములు నగు ధర్మాధర్మముల ప్రత్యక్షఫలములు విషయేంద్రియ సంయోగజన్యములు నగు సుఖ

రర్థానర్థయోర్ధర్మాధర్మయోః ఫలే ప్రత్యక్షే సుఖదుఃఖే శరీరవాఙ్మనోభిరేవోపభుజ్యమానే విషయేంద్రియసంయోగజన్యే బ్రహ్మాదిషు స్థావరాంతేషు ప్రసిద్ధే. మనుష్యత్వాదారభ్య బ్రహ్మాంతేషు దేహవత్సు సుఖతారతమ్యమనుశ్రూయతే. తతశ్చ తద్ధేతోర్ధర్మస్యాపి తారతమ్యం గమ్యతే. ధర్మతారతమ్యాదధికారితారతమ్యం. ప్రసిద్ధం చార్థిత్వసామర్థ్యవిద్వత్త్వాదికృతమధికారితారతమ్యం. తథా చ యాగాద్యనుష్ఠాయినామేవ విద్యాసమాధివిశే

దుఃఖములు శరీరవాఙ్మనస్సులచే బ్రహ్మాదిస్థావరాంతము లగు ప్రాణిజాతములచే ననుభవింపబడుట సుప్రసిద్ధము. (2) మనుష్యుడు మొదలు హిరణ్యగర్భునివఱకు ననుభవించు సుఖము నందు తారతమ్యముకూడ వినవచ్చుచున్నది. [తైత్తిరీయము 2-8- అనువాకమునందు సైషా నందస్యమీమాంసా యని యుపక్రమించి మానుషానందము మొదలు నూరేసి మడంగుల హెచ్చగుచున్న బ్రహ్మానందమువఱకు గల పదునొకండానందములు వివరింపబడినవి. ఈయానందము లన్నియు విషయేన్ద్రియసంయోగమువలననే గల్గుచున్నవి.] (3) అందువలన సుఖతారతమ్యహేతువులగు ధర్మాధర్మములయందు గూడ తారతమ్యముండవలయునని తెలియుచున్నది. (4) ధర్మాధర్మ తారతమ్యమునుబట్టి వానిఫలముననుభవించు యోగ్యతాతారతమ్యముగూడ నూహింపనగును. సుఖమును గోరువారియొక్క సామర్థ్యము, తదనురూపమగు కర్మాచరణపాటవము ధనోపకరణాదిసంభవములను బట్టి యోగ్యతాతారతమ్యముండుట లోకప్రసిద్ధము. యాగాదుల నిష్కామముగ నాచరించినవారు జ్ఞానాధిక్యచిత్తైకాగ్ర్యబలమువలన నుత్తర

షాదుత్తరేణ పథా గమనమ్, కేవలైరిష్టాపూర్తదత్తసాధనైర్ధూమాదిక్రమేణ దక్షిణేన పథా గమనమ్, తత్రాపి సుఖతారతమ్యం తత్సాధనతారతమ్యం చ శాస్త్రాత్ 'యావత్సంపాతముషిత్వా' (ఛా. దో. 5-10-5) త్యస్మాదవ గమ్యతే. తథాచ మనుష్యాదిషు స్థావరాంతేషు సుఖలవః చోదనాలక్షణధర్మసాధ్య ఏవేతి గమ్యతే తారతమ్యేన వర్తమానః. తథోర్ధ్వగతేష్వివాధోగతేషు చ దేహవత్సు దుఃఖతారతమ్యదర్శనాత్ తద్ధేతోరధర్మస్య ప్రతిషేధచోదనాలక్షణస్య తదనుష్ఠాయినాం చ తారతమ్యం గమ్యతే. ఏవమవిద్యాదిదోషవతాం ధర్మాధర్మతారతమ్యనిమిత్తం శరీరోపాదానపూర్వకం సుఖదుఃఖతారతమ్యమనిత్యం సంసారరూపం శ్రుతిస్మృతిన్యాయప్రసిద్ధం।

మార్గమున బ్రహ్మలోకమునకు బోవుటయు ఇష్టాపూర్తదత్తసాధనములచేత దక్షిణమార్గమున నా యా పుణ్యలోకములకు జనుటయు, (5) నాలోకములయందుగూడ సుఖతారతమ్యము, సాధనతారతమ్యము, ఇదియంతయు 'కర్మాశయమున కనుకూలమగు సుఖతారతమ్యము ననుభవించి తిరిగి పోయిన మార్గముననే యీలోకమునకు వచ్చెదరను' శ్రుతిచే దెలియుచున్నది[అగ్నిహోత్రము, తపస్సు, సత్యము, వేదానుపాలనము ఆతిథ్యము వైశ్వదేవము ఇవి యిష్టములనబడును. వాపీకూపతటాక దేవతాయతనాదినిర్మాణము, అన్నప్రదానారామస్థాపనముపూర్తములనబడును.శరణాగతసంత్రాణము,అహింస, బాహ్యముగకాన్పించుదానము దత్తమనబడును](6)అదేప్రకారము మనుష్యుడు మొదలు నరకమువరకుగల ప్రాణు లనుభ

తథా చ శ్రుతిః— 'నహవై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తీ'తి యథాదర్శితం సంసారరూపమనువదతి. 'అశరీరం వావ సంతం న ప్రియాప్రియే స్పృశత' (ఛాందో 8-12-1) ఇతి ప్రియాప్రియస్పర్శనప్రతిషేధాచ్చోదనాలక్షణధర్మకార్యత్వం మోక్షాఖ్యస్యాశరీరత్వస్య ప్రతిషిధ్యత ఇతి గమ్యతే. ధర్మకార్యత్వేహి ప్రియాప్రియస్పర్శనప్రతిషేధో నోప

వించు సుఖలేశమునందుండు తారతమ్యము చోదనారూపమగు ధర్మముచేతనే సాధ్యమయినట్లు దెలియుచున్నది. (7) ఆ రీతిగనే యూర్ధ్వలోకములకునువలెనే అధోలోకములకును బోవు శరీరులనుభవించు దుఃఖతారతమ్యము, దానికికారణమగు ప్రతిషేధరూపమయిన యధర్మముయొక్కయు తదాచరణపరులగు వారియొక్కయు తారతమ్యముగూడ నూహింపదగును. ఈ విధముగ నవిద్యాది దోషముచేతను ధర్మాధర్మతారతమ్యముచేతను సంప్రాప్తములగు శరీరములనుబొంది సంసారమును జేయున ననుభవింపబడు సుఖదుఃఖతారతమ్యము శ్రుతిస్మృతిన్యాయప్రసిద్ధము.

[8]"శరీరసంగుడగు ఆత్మకు సుఖదుఃఖములు దొలగనేర" వని నిరూపింపబడిన సంసారస్వరూపము ననుసరించి 'శరీరముచే నసంగుడగువానిని సుఖదుఃఖములంటవు.' (ఛాం8-12-1). అని శ్రుతియే ఆత్మయొక్క సుఖదుఃఖసంస్పృష్టత్వమును నిషేధించుచున్నది. అందువలన విగళితసంసారరూపమగు మోక్షము ' చోదనారూపమగు ధర్మాచరణఫలముకాదని

పద్యతే. అశరీరత్వమేవ ధర్మకార్యమితి చేన్న: తస్య స్వాభావికత్వాత్—'అశరీరం శరీరేష్వనవస్థేష్వవస్థితం, మహాంతం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి' (కాఠ 1-2-21) 'అప్రాణో హ్యమనాశ్శుభ్రః (ముండ. 2-1-2) అసంగో హ్యయం పురుష' (బృహ. 4-3-15) ఇత్యాదిశ్రుతిభ్యః. అతఏవానుష్ఠేయఫలవిలక్షణం మోక్షాఖ్యమశరీరత్వం నిత్యమితి సిద్ధం।

తత్ర కించిత్పరిణామినిత్యం స్యాద్యథా యస్మిన్ విక్రియమాణేఽపి తదేవేదమితి బుద్ధిర్నవిహన్యతే. యథా పృథివ్యా

తెలియుచున్నది. [9] మోక్షము ధర్మకార్యమే యయినచో ప్రియాప్రియము లర్దాని యంటవని ప్రతిషేధించుట సంభవింపదు. [ధర్మము విచిత్రఫలము నిచ్చుటవలన] అశరీరమగు మోక్షముగూడ ధర్మకార్య మనగూడదా యని శంకింప వీలులేదు. అందువలననే అనుష్ఠేయమగు కర్మఫలముకంటె విలక్షణమై, మోక్ష మని బిలువబడు శరీరాభిమానరాహిత్యము నిత్యమని సిద్ధమగుచున్నది.

[10]పరిణామము బొందుచున్నను అదియే యిది యనుజ్ఞానమునకు భంగము లేని వస్తునిత్యత్వమొకటి. జగత్తు నిత్యమని వాదించువారి పృథివ్యాదులు సాంఖ్యుల యొక్క సత్వరజస్తమోగుణము లిట్టివి. [సువర్ణము కర్ణకుండలకటకాదిరూపమున పరిణామము చెందినను, ఈ యాభరణము లన్నిటియందును, సువర్ణము గుర్తింపబడుచున్నది. సాంఖ్యులు చెప్పు జగత్కా

ఆత్మయొక్క నిత్యస్వరూపము.

దిజగన్నిత్యతావాదినాం. యథా చ సాంఖ్యానాం గుణాః. ఇదం తు పారమార్థికం కూటస్థం నిత్యం వ్యోమవత్సర్వవ్యాపి సర్వవిక్రియారహితం నిత్యతృప్తం నిరవయవం స్వయం జ్యోతిస్స్వభావం. యత్ర ధర్మాధర్మౌ సహ కార్యేణ కాలత్రయం చ

రణమగు సత్త్వరజస్తమోగుణములు మూడును సామ్యావస్థనుండి తొలగి జగత్తుగ పరిణమించినను వాని విషయమగు బుద్ధిమారుటలేదు. ఆత్మనిత్యత్వ మిట్టిది కాదు.] అశరీరమగు నీ యాత్మయన్నదో పరమార్థము అగసాలిమ్మెవలె నిత్యము, ఆకాశమువలె సర్వవ్యాపి, సర్వవిక్రియారహితము, నిత్యతృప్తము, నిరవయవము, స్వయంజ్యోతిస్స్వభావము. [పరమార్థమనగా నితరముల నపేక్షింపనిది. ఘటశరావాదుల యందు కాన్పించు మృత్తిక తద్వికారములరీత్యా సత్యమయినను పరమార్థసత్యము గాదు. ఆత్మ నిరపేక్షిత సత్యమని భావము. కూటమనగా నగసాల దిమ్మె వలె నెంతమాత్రము మార్పులేక స్థిరముగానుండునది గనుక కూటస్థము. నిత్యము అగుటచే చేయదగు నే క్రియకును నది కర్మ కానేరదు. ఆకాశమువలె సర్వవ్యాపి యగుటచే గమనక్రియచే గ్రామాంతరమును బొందినట్లాత్మను బొందుటకు మఱియొచటికిని బోనక్కరలేదని భావము. సర్వక్రియారహితమనుటచే నాత్మ దధిమొదలగు వానివలె వికార్యముగాదని తెలియుచున్నది. నిరవయవమనగా నవయవములులేనిది. కనుక నేవిధముగ సంస్కారములు చేయశక్యముగానిది యని యర్థము. నిత్యతృప్తమనుటచే దుఃఖరహితమగు సుఖము సూచింపబడుచున్నది. "స్వ

్నోపావర్తేతే తదశరీరం మోక్షాఖ్యం — 'అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మాదన్యత్రాస్మాత్కృతాకృతాత్, అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వదే(కాఠ. 2 14) త్యాదిశ్రుతిభ్యః. అతస్తద్బ్రహ్మ, యస్యేయం జిజ్ఞాసా ప్రస్తుతా తద్యది కర్తవ్యశేషత్వేనోపదిశ్యేత, తేన చ కర్తవ్యేన సాధ్యశ్చేన్మోక్షోఽభ్యుపగమ్యేత, అనిత్య ఏవ స్యాత్. తత్రైవం సతి యథోక్తకర్మఫలేష్వేవ తారతమ్యావస్థితేష్వనిత్యేషు కశ్చిదతిశయో మోక్ష ఇతిప్రసజ్యేత. నిత్యశ్చమోక్షః

యం జ్యోతిఃస్వభావం" అనుటచే నాత్మను ప్రకాశింపచేయు మఱియొకజ్యోతిస్సేదియు లేదని యర్థము.] ఎచట ధర్మాధర్మములు వానిఫలములు త్రికాలముల సంభవింపవో అదియే మోక్షమని బిలువబడు అశరీరత్వము. "ఆత్మ ధర్మముకంటె భిన్నము. అధర్మముకంటెను భిన్నము. కార్యముకంటెను కారణముకంటెను, భిన్నము భూతముకంటెను భవ్యముకంటెను, వర్తమానముకంటెను, భిన్నము." (కఠ. 2-14)అను మొదలగు శ్రుతులచే నీ యర్థము తెలియుచున్నది. కనుక ప్రకృతమున జిజ్ఞాస్యముగ బ్రస్తావింపబడుచున్న బ్రహ్మము విధికంగముగ నుపదేశింపబడినను, అట్టి కర్తవ్యముచే మోక్షము సాధ్యమని యంగీకరించినను, అట్టిమోక్ష మనిత్యమే గావలసివచ్చును. మోక్షమనిత్యమయినచో తారతమ్యభేదముచే వ్యవస్థితములు అనిత్యములునగు కర్మఫలములలో మోక్షము కొంచె మతిశయమయిన ఫల

సర్వైర్మోక్షవాదిభిరభ్యుపగమ్యతే. అతో న కర్తవ్యశేషత్వేన బ్రహ్మోపదేశో యుక్తః।

అపి చ 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి' (ముం. 3-2-9) 'క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' (ముం. 2-2-8) 'ఆనందం బ్రహ్మణో విద్వాన్న బిభేతి కుతశ్చన'

మగును. కాని మోక్షమును గోరువారందరు అది నిత్యమని యంగీకరించుచున్నారు. కనుక కర్తవ్యవిధికంగముగ బ్రహ్మము నుపదేశించుట యుక్తముగాదు.

(11)మఱియు ఎవ్వడు బ్రహ్మమును స్వస్వరూపముగ తెలిసికొనునో అతడు బ్రహ్మమేయగుచున్నాడు. (ముం. 3-2-9): ఆ బ్రహ్మమునందు కారణము కార్యము చూడబడగా జ్ఞాని యొక్క కర్మములు నశించును. (ముం.2-2-8) (3) బ్రహ్మముయొక్క ఆనందమును దెలిసికొనినవాడు దేనివలనను భీతి నొందడు. (తై. 2-9). 'హేజనక! అభయమగు బ్రహ్మభావమునః బొందినవాడవగుచున్నావు:(బృ4-2-4) 'అ బ్రహ్మమును

బ్రహ్మజ్ఞానమునకును బ్రహ్మప్రాప్తికిని అవ్యవధానము.

స్వస్వరూపముగ నేనే బ్రహ్మనయితినని తెలిసికొంటిని అందువలన ఆ పూర్ణమగు బ్రహ్మమేఅంతయు అయ్యెను'(బృ1-4-10) 'సర్వాత్మభావమును దెలిసికొనుట వలన, ఆభావమునందు మోహము ఎక్కడ? శోకమెక్కడ?'[ఈశ 11 ఈమొదలగు శ్రుతులు బ్రహ్మజ్ఞానానంతరము మోక్షమును ప్రదర్శించుచు బ్రహ్మజ్ఞానమునకును మోక్షప్రాప్తికిని మధ్య

'అభయం వై జనకప్రాప్తోఽసి' (బృహ.4-2-4)తదాత్మానమేవావేదహం బ్రహ్మాస్మీతి, తస్మాత్తత్సర్వమభవత్' (వాఛా.1-4-10) తత్ర కో మోహః కశ్శోక ఏకత్వమనుపశ్యత (ఈశ -1) ఇత్యేవమాద్యాశ్రుతయో బ్రహ్మవిద్యానంతరం మోక్షం దర్శయంత్యో మధ్యే కార్యాంతరం వారయంతి. తథా "తద్ధైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చే"తి.(బృహ 1-4-10) బ్రహ్మదర్శనసర్వాత్మభావయోర్మధ్యే కర్తవ్యాంతరనివారణాయోదాహార్యం, యథా తిష్ఠన్ గాయతీతి తిష్ఠతిగాయత్యోర్మధ్యే తత్కర్తృకం కార్యాంతరం నాస్తీతిగమ్యతే।

"త్వంహిసఃపితా యోఽస్మాకమవిద్యాయాః పరం

చేయదగిన కార్యాంతరమును నివారించుచున్నవి. ఆబ్రహ్మమీయాత్మగ దెలిసికొనుచు వామదేవుడనుమహర్షి 'నేను మనువునయితిని, సూర్యుడనుగూడ నయితినని, 'దృష్టాంతము గలదు. (బృ 1-4-10). బ్రహ్మదర్శనమునకును సర్వాత్మభావప్రాప్తికని మధ్య చేయదగిన క్రియావిశేష మేమియు లేదని చూపుట కుదాహరణమేమన 'నిలువబడుచు గానము చేయుచున్నాడను' ప్రయోగమునందు నిలువబడుట గానము చేయుట యను నీరెండుక్రియల మధ్య చేయవలసిన కార్యాంతరము లేనట్లె బ్రహ్మమునకును బ్రహ్మత్వప్రాప్తికిని అవ్యవధానము చెప్పబడుచున్నది.

'నీవు మాకుతండ్రివి. మమ్ములను అవిద్యాసముద్రమును దాటించి యావల యొడ్డును చేర్చితివి.. [ప్ర 6-6]

పారం తారయసి; (ప్ర 6-5) శ్రుతం హ్యేవ మే భగవద్దృశేభ్యః తరతి శోకమాత్మవిదితి, 'సోఽహంభగవశ్శోచామి తన్మాభగవాంఛోకస్య పారం తారయత్వి"తి (చాందో. 7-1-3) "తస్మై మృదితకషాయాయ తమసః పారం దర్శయతి భగవాన్ సనత్కుమార" (ఛాందో.7-16-2) ఇతి చైవమాద్యాశ్శ్రుతయో మోక్షప్రతిబంధనివృత్తిమాత్రమేవాత్మజ్ఞానస్య ఫలం దర్శయంతి. తథాచాచార్యప్రణీతం న్యాయోపబృంహితం సూత్రం—'దుఃఖజన్మప్రవృ

అని పిప్పలాదాద్మి ఋషులు భారద్వాజునికి చెప్పిరి. 'భగవంతులగు మీబోటి మహనీయులవలన స్వస్వరూపమును దెలిసికొనినవారు దుఃఖమును దాటుచున్నారు. అనివిని నేను దుఃఖించుచున్నాను. పూజ్యులగుమీరు నన్ను దుఃఖపారమును బొందింపుడని ప్రార్థించుచున్నానని' సనత్కుమారుని నారదుడు కోర

ప్రతిబంధనివృత్తియే మోక్షము

కాలుష్యము నశించుటచే జిత్తశుద్ధినొందిన యానారదునికి పూజ్యుడగు సనత్కుమారుడు అజ్ఞానపారమును చూపెట్టెను. (ఛాందో. 7-16-2) అను నీ రెండుశ్రుతులు మోక్ష ప్రతిబంధనివృత్తిమాత్రమే యాత్మజ్ఞానఫలమని చూపెట్టుచున్నవి. (13)యుక్తులచే బోధింపబడునట్టి యక్షపాదసూత్రముగూడ నీయర్థమునే పల్కుచున్నవి. దుఃఖము, జన్మము ప్రవృత్తి, దోషము, మిథ్యాజ్ఞానమను నైదింటిలో నుత్తరోత్తరము నశించుటవలన పూర్వపూర్వము నశించి యపవర్గము లభించు

త్రదోషమిథ్యాజ్ఞానానాముత్తరోత్తరాపాయే తదనంతరాపాయాదపవర్గ' (న్యా. సూ. 1-1-2) ఇతి ।

మిథ్యాజ్ఞానాపాయశ్చ బ్రహ్మాత్మైకత్వజ్ఞానాద్భవతి. నచేదం బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానం సంపద్రూపం, యథా 'అనంతం వై మనోఽనంతా వై విశ్వేదేవా అనంతమేవ స తేన లోకం

చునని' యాసూత్రము. [మిథ్యాజ్ఞాననివృత్తిచే క్రమముగ పూర్వాపూర్వము లగు నితర మోక్షప్రతిబంధకము లన్నియు నివర్తించునని భావము.]

(14) బ్రహ్మము ఆత్మయు నొకటియే యను విజ్ఞానముచే మిథ్యాజ్ఞానము తొలగుచున్నది. [బ్రహ్మాత్మలిద్దఱు నొకటియే యగుటచే ఆత్మ ఉపాస్యోపాసకభేదముతో గూడిన ఉపాసనమునకు విషయము గాదని తెలియుచున్నది. బ్రహ్మముపాసనావిషయ మయినయెడల బ్రహ్మాత్మలు విభిన్నములుకావలసి వచ్చును. అపుడు వానికొఱలనో యైక్యము కల్పింపవలసి యుండును. ఇట్లు సంపాదింపబడు ఐక్యము సంపద్రూపము అధ్యాసము, విశిష్టక్రియాయోగనిమిత్తము కర్మాంగసంస్కారము అను నాలుగింటిలో నేదో యొకటి కావలయును.]

బ్రహ్మము ఉపాస్యము కాదు.

బ్రహ్మాత్మైక్యవిజ్ఞానము సంపద్రూపముగాదు. [నికృష్టమగు నొకవస్తువునకును ఉత్కృష్టమగు మఱియొక వస్తువునకు గల యేదోయొక ధర్మసామ్యముచే నేకత్వమును సంపాదించుట సంపద్రూపము. అదియెట్లన] 'మన స్సనంతభావవిశిష్టము.

జయతీ'తి (బృహ.3-1-9) న చాధ్యాసరూపం యథా 'మనో బ్రహ్మేత్యుపాసీత.' (ఛాందో 3-18-1) 'ఆదిత్యో బ్రహ్మేత్యాదేశః' (ఛాందో. 3-19-1)' ఇతి చ మన ఆదిత్యాదిషు బ్రహ్మదృష్టేరధ్యాసః. నాపి విశిష్టక్రియాయోగనిమిత్తం "వాయుర్వావ సంవర్గః

విశ్వేదేవత లనంతములు. ఈరెండింటికినిగల యనంతధర్మసామ్యముచే నికృష్టమగు మనస్సునకును ఉత్కృష్టమగు విశ్వేదేవతలకు నైక్యమును కల్పించి యుపాసించువా డనంతలోకవిజయఫలమునొందును' అను శ్రుతి (బృ 3-1-9) సంపద్రూపమును బోధించుచున్నది. బ్రహ్మముగానట్టి యాదిత్యుని బ్రహ్మముగా భావించి యుపాసనచేయు నధ్యాసరూపము బ్రహ్మముగాదు. [రెండువస్తువులకుగల క్రియాసామ్యమును బట్టి యేకత్వమును కల్పించుట సంవర్గము. ప్రలయమునందు దక్కిన నాలుగుభూతములు వాయువునందు లయమగుచున్నవి. మరణకాలమునం దితరవాయువులు ముఖ్యప్రాణవాయువునందు లయమునొందును. వాయు ముఖ్యప్రాణములకుగల లయకార్యము సంవర్గమను విశిష్ట క్రియాసామ్యము. లయరూపమగు నొకప్రత్యేక క్రియాసంబంధమును కారణముగా జేసికొని వాయువు సంవర్గము ప్రాణము సంవర్గమని యుపాసించినట్లు బ్రహ్మాత్మైక్యమును కల్పించి యుపాసించుటకు వీలులేదు. [దర్శపూర్ణమాసప్రక్రియయందు ఆజ్యమును పత్నిజూచుటచే నదృష్టమగు సంస్కారయోగ్యమైనట్లు బ్రహ్మాత్మైక్యము కర్మాంగరూపమగు సంస్కారమునకు యోగ్యము కాదు. [ధర్మైక్యమును కల్పించుట సంపల్లక్షణము,

ప్రాణో వావ సంవర్గ" (ఛాందో. 4-3-53) ఇతివత్. నాప్యాజ్యావేక్షణాదికర్మవత్ కర్మాంగసంస్కారరూపం।

సంపదాదిరూపే హి బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానే అభ్యుపగమ్యమానే 'తత్త్వమసి (ఛాందో. 6-8-7), అహం బ్రహ్మాస్మి (బృ1-4-10) అయమాత్మా బ్రహ్మ (బృహ. 2-5-19) త్యేవమాదీనాం వాక్యానాం బ్రహ్మాత్మైకత్వవస్తుప్రతిపాదనపరః పదసమన్వయః పీడ్యేత. "భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయా' ఇతి (ముం.. 3-2-9) చైవమాదీన్యవిద్యానివృత్తిఫలశ్రవణాన్యుపరుధ్యేరన్. 'బ్రహ్మవేద బ్రహ్మైవభవతీ'తి(ముం.3-2-7)

విశిష్టక్రియాసంబంధము కల్పించుట సంవర్గలక్షణము. సంపదాది నాల్గువిధానములు పురుషాధీనములగు క్రియానిమిత్తములు. వానిచే నూతనభావమొకటి యాత్మయం దారోపింపబడునుగాని యథార్థస్వరూపము లభ్యముకాదు.]

అ॥ ఇట్లభిన్నములగు బ్రహ్మాత్మల కుపాసనానిమిత్తమగు సంవర్గాదిభేదమును కల్పించినచో నైక్యమునుబోధించు శ్రుతులకు భంగముగలుగునని చూపుచున్నారు.

(15) బ్రహ్మాత్మైక్య విజ్ఞానము సంపాదాద్యుపాసనారూపమని యంగీకరించినయెడల "నీవే యీబ్రహ్మమయియున్నావు" (ఛాం. 6-8-7) "నేను బ్రహ్మము నయియున్నాను."(బృ1-4-10) "ఈజీవుడే ఆత్మాభిన్నమగు బ్రహ్మము" '(బృ2-5-19) మొదలగు బ్రహ్మాత్మైక్యత్వమును బోధించు శ్రుతి వాక్యముల యందలి పదముల యర్థసమన్వయమునకు భంగముగల్గును.

ఉపాస్యబ్రహ్మము ఐక్యశ్రుతిభంగము.

నైవమాదీని తద్భావాపత్తివచనాని సంపదాదిపక్షే న సామంజస్యే నోపపద్యేరన్, తస్మాన్న సంపదాదిరూపం బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానం. అతో న పురుషవ్యాపారతంత్రా బ్రహ్మవిద్యా ।

కిం తర్హి? ప్రత్యక్షాదిప్రమాణవిషయవస్తుజ్ఞానవద్వస్తుతంత్రైవ. ఏవంభూతస్య బ్రహ్మణస్తజ్జ్ఞానస్య వా న కయాచిదపి యుక్త్యా శక్యః కార్యానుప్రవేశః కల్పయితుం, న చ విధి

"హృదయగ్రంథు లన్నియు వీడిపోయి సర్వసంశయములు ఛిన్నములగును."(ముం.2-2-8) మొదలగు నవిద్యానివృత్తియే ఫలముగ వినవచ్చు వాక్యముల కద్దుగల్గును. "బ్రహ్మమును తెలిసికొనినవాడు బ్రహ్మమే యగు" నను (ముం. 3-2-7) మొదలగు బ్రహ్మప్రాప్తిని బోధించు వాక్యములు సంపదాది పక్షములయిన సమంజసములు గాకపోవును. కనుక బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానము సంపదాదిరూపము గా నేరదు. బ్రహ్మవిద్య పురుషవ్యాపారాధీనము గాదు.

అ॥ బ్రహ్మవేద యనుచోట బ్రహ్మమును వేదనము అనగా తెలిసికొనుట యనుక్రియకు కర్మయగుచున్నదిగదా యనుప్రశ్నకు సమాధానము చెప్పుచున్నారు.

(16) [బ్రహ్మజ్ఞానముపురుషవ్యాపారాధీనముగానిచో] నది మఱియేమి? యన ప్రత్యక్షాదిప్రమాణములకు విషయములగు ఘటాదివస్తువుల జ్ఞానమువలెనే అదిగూడ వస్తుస్వరూపము మీద నాధారపడి యున్నది. ఈ విధముగ నున్న బ్రహ్మ బ్రహ్మజ్ఞానములకే వాద

బ్రహ్మము జ్ఞానకార్య విషయము కాదు.

క్రియాకర్మత్వేన కార్యానుప్రవేశో బ్రహ్మణః. "అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి"తి (కేన. 1-3) విదిక్రియాకర్మత్వప్రతిషేధాత్. "యేనేదం సర్వం విజానాతి తం కేన విజానీయా"ది (బృహ 2-4-13) తి చ. తథోపాస్తిక్రియాకర్మత్వ ప్రతిషేధోఽపి భవతి, 'యద్వాచానభ్యుదితం యేన వాగభ్యుద్యతే' మిత్యాద్యవిషయత్వం

ము చేతనయినను కార్యముతో సంబంధము కల్పింప శక్యము గాదు. బ్రహ్మను తెలిసికొనుము అనుచోట తెలిసికొనుట యను సకర్మకక్రియకు బ్రహ్మమును కర్మగా చేసి బ్రహ్మమునకు క్రియాసాధ్యత్వము చెప్పవీలులేదు. "ఆ బ్రహ్మము తెలియబడిన కార్యముకంటెను తెలియబడని యవ్యాకృతముకంటెను భిన్నము" (కేన 1-3) అను శ్రుతి బ్రహ్మము జ్ఞానక్రియకు కర్మయగుటను నిషేధించుచున్నది. ఆ తీరుననే "ఏ బ్రహ్మముచే పరిదృశ్యమానమగు జగత్తంతయు తెలిసికొనబడుచున్నదో యట్టి బ్రహ్మము నే సాధనముచేత తెలిసికొనవలయును? (ఛాందో. 2-4-13) అను శ్రుతిగూడ బ్రహ్మము విదిక్రియకు విషయముకాదని బోధించుచున్నది. ఆ రీతిగనే బ్రహ్మ ముపాసనాక్రియకు విషయముగాదని నిషేధింపబడుచున్నది. "ఏ వస్తువు వాక్కుచేత చెప్పబడుటలేదో, దేని నుండి వాక్కు బయలుదేరుచున్నదో" యని బ్రహ్మము వాగ్విషయము కాదని చెప్పి 'బ్రహ్మము నీవే యని తెలిసికొనుము. నీ వుపాసించు నట్టి యెదురుగానుండు వస్తువు బ్రహ్మముగాదని తెలిసికొనుము' (కేన 1-4) అని బ్రహ్మము యొక్క ఉపాస్యత్వముగూడ నిషేధింపబడుచున్నది.

బ్రహ్మణ ఉపన్యస్య, 'తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే' (కేన. 1-4) ఇతి ।

అవిషయత్వే బ్రహ్మణః శాస్త్రయోనిత్వానుపపత్తిరితి చేన్న; అవిద్యాకల్పితభేదనివృత్తిపరత్వాచ్ఛాస్త్రస్య. న హి శాస్త్రమిదంతయా విషయీభూతం బ్రహ్మ ప్రతిపిపాదయిషతి. కిం తర్హి? ప్రత్యగాత్మత్వేనావిషయతయా ప్రతిపాదయదవిద్యాకల్పితం వేద్యవేదితృవేదనాభేదమపనయతి. తథాచ శాస్త్రం--

అ॥ బ్రహ్మము శ్రుతిసిద్ధమగు విధిక్రియకును ఉపాసనక్రియకునుగూడ విషయముగానిచో సంభవించునని పూర్వవాది చెప్పు ఆపత్తినిజూపి సమాధానమును జెప్పుచున్నారు.

బ్రహ్మము శ్రుతిసిద్ధమగు జ్ఞానోపాసనాదిక్రియలకు విషయముగానిచో నది శాస్త్రయోనియగు ననుట కుపపత్తి దొరకదు. [బ్రహ్మము యొక్క విశేషస్వరూపము శాస్త్రమువలన దెలియును గనుక శాస్త్ర మనర్థము గాదని పూర్వము చెప్పబడినది. ఇపుడు బ్రహ్మము దెలిసికొనతగిన

శాస్త్రము బ్రహ్మ విషయకాజ్ఞానమును తొలగించును.

విషయము కాదనుచున్నారు. అట్లయినచో బ్రహ్మను తెలియుటకు శాస్త్రమే కారణమను తృతీయ సూత్రము నిరర్థకమగును] ఇట్లనుట సరికాదు. శాస్త్ర మవిద్యచే కల్పింపబడిన భేదమును నివర్తించుటకుమాత్ర ముపయోగించునుగాని తనకు విషయభూతమయిన బ్రహ్మమును ఇదమిత్థం అని ప్రత్యక్షముగ ప్రదర్శింపకోరదు. శాస్త్ర మేమిచేయునన,

“యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః” ‘అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం’ (కేన. 2-3) ‘న దృష్టే ర్ద్రష్టారం పశ్యేర్న శ్రుతేః శ్రోతారం శృణుయా న విజ్ఞాతేర్విజ్ఞాతారం విజానీయాః’ ఇతి(బృహ.3-4-2) చైవమాది. అతో౽విద్యా

బ్రహ్మము శాస్త్రవిషయముగాక స్వస్వరూపము సర్వసాక్షిభూతము అగునని బోధించుచు, నవిద్యాకల్పితములగు జ్ఞాత, జ్ఞేయము, జ్ఞానములను భేదమును తొలగించును. [శాస్త్రము మనయెదుటనున్న ఘటపటములనువలె బ్రహ్మము నిదమిత్థమ్మని బోధింపదు. శాస్త్రమంతయు శబ్దస్వరూపము, ఆత్మ శబ్దాతీతము. అద్వైతప్రతిబంధకములగు జ్ఞాత జ్ఞేయము జ్ఞానమను ద్వైతనిమిత్తమగు భేద మవిద్యాకల్పితమగుటచే దానిని తొలగించుటచేతనే శాస్త్రము బ్రహ్మమును బోధించును.] ‘బ్రహ్మము మనస్సుచేత జ్ఞేయముగాదని నిశ్చయజ్ఞానము గలవానికి జ్ఞాత మగుచున్నది. మనస్సుచే జ్ఞేయమను నిశ్చయజ్ఞానము గలవానికది యజ్ఞాతమగుచున్నది. బ్రహ్మము మనస్సుచే దెలిసికొనువారి కజ్ఞాతము. తెలిసికొననివారికి జ్ఞాతమగుచున్నదని శాస్త్రము’ (కేన 2-3) . [బ్రహ్మము జ్ఞాతృజ్ఞానజ్ఞేయభేదము లేనిదనియు • నీ విషయమును దెలిసికొనినవాడు బ్రహ్మమును దెలిసికొనినవాడనియు నీశ్రుతి భేదత్రయమును తొలగించుటమూలకముగ బ్రహ్మమును జెప్పుచున్నదిగాని సాక్షాద్బ్రహ్మ మిదమిత్థమ్మని చెప్పుటలేదు.

కల్పితసంసారిత్వనివర్తనేన నిత్యముక్తాత్మస్వరూపసమర్పణాన్న మోక్షస్యానిత్యత్వదోషః ।

యస్య తూత్పాద్యో మోక్షస్తస్య మానసం వాచికం కాయికం వా కార్యమపేక్షత ఇతి యుక్తం. తథా వికార్యత్వే చ తయోః పక్షయోర్మోక్షస్య ధ్రువమనిత్యత్వం. స హి దధ్యాదివద్వికార్యముత్పాద్యం వా ఘటాది నిత్యం దృష్టం లోకే. న చాప్యత్వేనాపి

అదేతీరున] "దృష్టియొక్క ద్రష్టను చూడలేము; శ్రోత్రముచే వినువానిని వినలేము; విజ్ఞానమును దెలిసికొనువానిని తెలిసికొనలేము" (బృ 3-4-2) అని మఱియొక శ్రుతి సర్వద్రష్ట జ్ఞానవిషయమగుటను నివారించుచున్నది. అందువలన అవిద్యాకల్పితమగు సంసారిత్వమును తొలఁచుట మూలకముగ నిత్యముక్తాత్మస్వరూపమును ప్రదర్శించుటవలన మోక్షమునిత్యమను దోషము లేదు. [కనుక బ్రహ్మము జ్ఞేయవిషయము కాదు].

అ॥ మోక్షము నిత్యమని సిద్ధాంతపఱచి పరమతాంగీకృతమగు మోక్షమనిత్యమని చూపుచున్నారు.

వివ॥ ఏదోయొక కర్మచే మోక్షము క్రొత్తగాఁ బుట్టునను వారి మోక్షము మానసిక వాచిక కాయికములలో

క్రియాశ్రయమగు మోక్షమనిత్యము.

నేదియో యొకకర్మ నపేక్షించుననుట యుక్తము. వికార్యమయినను నట్లే అగును. ఈరెండు పక్షములయందును మోక్షమొక దాని వికారమగుటవలన అది యనిత్యమగుట నిశ్చయము.

కార్యాపేక్షా, స్వాత్మస్వరూపత్వే సత్యనాప్యత్వాత్, స్వరూపవ్యతిరిక్తత్వేఽపి బ్రహ్మణో నాప్యత్వం. సర్వగతత్వేన నిత్యాప్తస్వరూపత్వాత్ సర్వేణ బ్రహ్మణ ఆకాశస్యేవ. నాపి సంస్కార్యో మోక్షః; యేన వ్యాపారమపేక్షేత. సంస్కారో హి నామ సంస్కార్యస్య గుణాధానేన వా స్యాద్దోషాపనయనేన వా? న తావద్గుణాధానేన సంభవతి, అనాధేయాతిశయబ్రహ్మస్వరూపత్వాన్మోక్షస్య

దధిమొదలగు వికార్యములుగాని, యుత్పాద్యమగు ఘటాదికముగాని నిత్యమయినట్లు లోకమున కానరాదు. మోక్షము నశ్వరముగాదు గనుక వికార్యము ఉత్పాద్యము కాకపోవచ్చును. ఆత్మ స్వస్వరూపముగనుక నాప్యముగాదు. బ్రహ్మము స్వస్వరూపముకంటె వ్యతిరిక్తమయిననుగూడ నాప్యముగాదు. ఏలనన బ్రహ్మ మాకాశమువలె సర్వగతమై సర్వజనముచే నెల్లపుడును బొందబడియేయున్నది. మోక్షము పురుషవ్యాపార మపేక్షించుననవీలులేదు. సంస్కరింపవలసిన వస్తువునకు నేదియోయొక గుణమును కల్పించుటయో లేక నేదియోయొకదోషమును తొలగించుటయో ఏది అయినను సంస్కారమనిపించుకొనును. మోక్షము నిరతిశయబ్రహ్మస్వరూపము. దానియందు మరియొకగుణమును కల్పించి యతిశయము నాపాదింపశక్యముగాదు. దోషమును తొలగించుటకు వీలయినదిగూడ కాదు. మోక్షము నిత్యశుద్ధమనగా సర్వదోషరహితమగు బ్రహ్మస్వరూపము. స్వచ్ఛమయిన దర్పణముపైన నున్నమాలిన్యమును తుడిచి సంస్కరింపబడినపుడు దాని స్వచ్ఛత యభివ్యక్తమగుచున్నది. అటులనే బ్రహ్మస్వభావ

నాపి దోషాపనయనేన, నిత్యశుద్ధ బ్రహ్మస్వరూపత్వాన్మోక్షస్య. స్వాత్మధర్మ ఏవ సంస్తిరోభూతో మోక్షః క్రియయాత్మని సంస్క్రియమాణేఽభివ్యజ్యతే. యథా ఆదర్శే నిఘర్షణక్రియయా సంస్క్రియమాణే భాస్వరత్వం ధర్మ ఇతి చేన్న, క్రియాశ్రయత్వానుపపత్తేరాత్మనః।

యదాశ్రయా హి క్రియా తమవికుర్వతీ నైవాత్మానం లభతే. యద్యాత్మా క్రియయా విక్రియేతానిత్యత్వమాత్మనః ప్రస

మగు మోక్షమువిద్యావృతమై తిరోహితమగుచుండగా నుపాసనాదిక్రియచే సంస్కరింపబడుచున్నదని యనవీలులేదు. ఏలనన ఆత్మ క్రియాశ్రయముగాదు.

అ॥ ఆత్మ క్రియాశ్రయమన నర్థమేమి? ఆక్రియ ఆత్మ నాశ్రయించి దానికి వికారమును గల్పించుచున్నదా? లేక మఱియొకదాని నాశ్రయించి ఆత్మకు విక్రియను గలుగజేయుచున్నదా యని వికల్పించి యుభయపక్షములను నిరాకరించుచున్నారు.

క్రియ ఆత్మాశ్రయముగాదు.

క్రియ తా నాశ్రయించినదానికి యేదోయొక వికారమును కలుగచేయవలయును. అట్లుకానిచో నది క్రియకానేరదు. ఆత్మ క్రియచే విక్రియమును బొందినయెడల యనిత్యమగును. "ఈయాత్మ వికార్యముకాదను" మొదలగు శ్రుతులకు బాధగల్గును. దీని నెవరునుగోరరు కనుక ఆత్మ నాశ్రయించిన క్రియ సంభవము కాదు. క్రియ మరియొకదాని నాశ్రయించిన అట్టి

జ్యేత.. "అవికార్యోఽయముచ్యత' ఇతిచైవమాదీని వాక్యాని బాధ్యేరన్. తచ్చానిష్టం. తస్మాన్న స్వాశ్రియా క్రియాత్మనస్సంభవతి. అన్యాశ్రియాయాస్తు క్రియాయా అవిషయత్వాన్న తయాత్మా సంస్క్రియతే।

పూ. పక్షీ : నను దేహాశ్రియయా స్నానాచమనయజ్ఞోపవీతధారణాదికయా క్రియయా దేహీ సంస్క్రియమాణో దృష్టః।

సిద్ధాంతీ : న దేహాదిసంహతస్యైవావిద్యాపరిగృహీతస్యాత్మనస్సంస్క్రియమాణత్వాత్. ప్రత్యక్షం హి స్నానాచమనా

క్రియ కాత్మ విషయముగానందున నద్దానిచే నాత్మ సంస్కార్యముగాదు. [దర్పణము నాశ్రియించియున్న నిఘర్షణక్రియచే మణి శుభ్రపడదు.]

పూ. పక్షి: దేహము నాశ్రియించియున్న స్నానాచమన యజ్ఞోపవీతాదిక్రియచేత దేహమునాశ్రియించి తత్ఫలము ననుభవించుచున్న యాత్మసంస్కరింపబడుచున్నది గదా? [అనగా స్నానము బాహ్యసంస్కారము ఆచమన మంతఃసంస్కారము. యజ్ఞోపవీతధారణ మాధ్యాత్మిక సంస్కారము. ఈవిధమగు సంస్కారభేదముచేత దేహీ సంస్కరింపబడుచున్నాడుగదా?]

అన్యాశ్రయమగుక్రియ ఆత్మను ముట్టలేదు.

సిద్ధాంతి: అట్లుగాదు. అజ్ఞానముచే దేహతాదాత్మ్యాభిమానమునుబొందిన యాత్మ స్నానాదులచే సంస్కరింపబడుచున్నాడు. స్నానాచమనాదులు దేహముతో సంబంధించి

దేర్దేహసమవాయిత్వం. తయా దేహాశ్రియయా తత్సంహత ఏవ కశ్చిదవిద్యయా ఆత్మత్వేన పరిగృహీతస్సంస్క్రియత ఇతి యుక్తం. యథా దేహాశ్రియచికిత్సానిమిత్తేన ధాతుసామ్యేన తత్సంహతస్య తదభిమానిన ఆరోగ్యఫలం 'అహమరోగ' ఇతి యత్రి బుద్ధిరుత్పద్యతే, ఏవం స్నానాచమనయజ్ఞోపవితాదిధారణాదికయా క్రియయా ' అహం శుద్ధస్సంస్కృత ' ఇతి యత్రి బుద్ధిరుత్పద్యతే స సంస్క్రియతే, స చ దేహేన సంహత ఏవ. తేనైవ హ్యహం కర్తాహం ప్రత్యయవిషయేణ ప్రత్యయినా సర్వాః క్రియా

యుండుట ప్రత్యక్షము. దేహము నాశ్రియించియున్న స్నానాదిక్రియచే నద్దానికిసంబంధించి దేహమే యాత్మయని తలంచు నొకానొకడు సంస్కరింపబడుచున్నాడని దలంచుట యుక్తము. దేహమునకు జేయబడిన చికిత్సాదికారణము వలన శరీరధాతువులు సమానస్థితిని జెంది యాశరీరమునకు సంబంధించియుండగా దానియందభిమానమును గలిగినవాడే యారోగ్యఫలమును బొంది నేను రోగములేనివాడనని దలంచుచున్నాడు. అదేప్రకారము, స్నానాచమనయజ్ఞోపవీతాదికముచే నేను శుద్ధుడను; నేను సంస్కరింప బడినాను అను జ్ఞానమెవరికి గల్గునో యతడే యాక్రియచే సంస్కరింపబడుచున్నాడు. అట్టిజ్ఞానము గలవాడు, దేహముతో సంబంధించినవాడే యగుచున్నాడు. నేను కర్తను అని 'అహం' అను జ్ఞానమునకు విషయమయినట్టి అహంకార

నిర్వర్త్యంతే. తత్ఫలంచ స ఏవాప్నోతి 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతీ' తి (ముం. 3-1-1) మంత్ర వర్ణాత్ ' ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణ ' ఇతి (కాఠ. 1-3-4) చ. తథా "ఏకో దేవస్సర్వభూతేషు గూఢస్సర్వ వ్యాపీ సర్వభూతాంతరాత్మా, కర్మాధ్యక్షస్సర్వభూతాధివాసస్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చే" తి. (శ్వేత. 6-11-) ' స పర్యగాచ్ఛు క్రమకాయమవ్రణమస్నావిరం శుద్ధమపాపవిద్ధ ' మితి (ఈశ. 8) చైతౌ మంత్రావనాధేయాతిశయతాం నిత్యశుద్ధతాం చ బ్రహ్మణో దర్శయతః. బ్రహ్మభావశ్చ మోక్షః. తస్మాత్స్న

భావము గలవానిచేతనే సమస్తక్రియలు నెఱవేర్పబడు చున్నవి. అతడే దానిఫలము ననుభవించుచున్నాడు. "ఒకే వృక్షము నాశ్రయించియున్న రెండుపక్షులలో అనగా జీవాత్మపరమాత్మలలో నొకటియగు జీవాత్మ రుచ్యమగు ఫలము ననుభవించుచున్నది. రెండవదియగు పరమాత్మ యా ఫలము ననుభవింపకయే చూచుచున్నది" (ముండ 3-1-1) యని శ్రుతి పల్కుచున్నది. "దేహేంద్రియమనస్సులచే గూడుకొన్నవాడు భోక్తయని విద్వాంసులు పల్కుచున్నారని" (కఠ 1-3-4) మఱియొక శ్రుతిగలదు. [ఈశ్రుతి ద్వయము స్నానాదులచేత సంస్కార్యము కర్తృత్వభోక్తృత్వాద్యహం కారవిశిష్టమునగు జీవాత్మయొక్క స్వరూపమును చూపు చున్నవి. జీవాత్మధర్మములకు వ్యత్యయమగు పరమాత్మ స్వరూపమును తరువాత వాక్యము చూపుచున్నది.] ఒక్కటి

సంస్కార్యోఽపి మోక్షః. అతోఽన్యన్మోక్షం ప్రతి క్రియాను ప్రవేశద్వారం న శక్యం కేనచిద్దర్శయితుం. తస్మాజ్జ్ఞానమేకం ముక్త్వా క్రియాయా గంధమాత్రస్యానుప్రవేశ ఇతినోపపద్యతే ।

జ్ఞానము ఆత్మవ్యాప్తి మార్గము.

భేదత్రయశూన్యము, సమస్తభూతములయందు నిగూఢము సర్వమును వ్యాపించినది, సర్వభూతముల కంతర్యామి, సర్వకర్మాధ్యక్షము, సర్వభూతముల నధిష్ఠించి సాక్షిగానున్నది. చేతనస్వరూపము అద్వితీయము నిర్గుణము నగునొక ప్రకాశస్వరూపము (శ్వేత. 6-11) ఆ పరబ్రహ్మము సర్వవ్యాపి, ప్రకాశస్వరూపము, శరీర రహితము, దుఃఖరహితము, ప్రచ్యుతిరహితము శుద్ధము, పాప రహితము ననియు (ఈశ 8) శ్రుతులు వినవచ్చుచున్నవి. ఈమంత్రద్వయముచే బ్రహ్మమునకు గుణాధానముచే నతిశయము కల్పింపవీలు లేదనియు అది నిత్యశుద్ధమనియు తెలియుచున్నది. బ్రహ్మభావము నొందుటయేగదా మోక్షము. మోక్షము క్రియాసంస్కార్యము గాదుగనుక క్రియాపూర్వకముగ మోక్షమార్గమును చూప నెవరికిని శక్యముగాదు. జ్ఞానమొక్కటియే దానికి మార్గము. దానిని వదలి క్రియ యొక్క వాసనగూడ నచట ప్రవేశింప వీలులేదు.

అ॥ జ్ఞానమొక్కటియే బ్రహ్మవ్యాప్తి సాధనమని చెప్పబడినదిగదా! జ్ఞానము మానసికక్రియ యగుటంజేసి బ్రహ్మవ్యాప్తి క్రియాసాధ్యమని పూర్వపక్షమునకు సమాధానము చెప్పబడుచున్నది.

పూ. పక్షీ : నను జ్ఞానం నామ మానసీ క్రియా।

సిద్ధాంతీ : న, వైలక్షణ్యాత్. క్రియా హి నామ సా యత్ర వస్తుస్వరూపనిరపేక్షైవ చోద్యతే పురుషచిత్తవ్యాపారాధీనా చ యథా 'యస్యై దేవతాయై హవిర్గృహీతం స్యాత్తాం ధ్యాయేద్వషట్కరిష్య' న్నితి. 'సంధ్యాం మనసాధ్యాయే' దితి (ఐ. బ్రా 3-8-1) చైవమాదిషు. ధ్యానం చింతనం యద్యపి మానసం. తథాపి పురుషేణ కర్తుమకర్తుమన్యథా వా కర్తుం శక్యం, పురుష తంత్రత్వాత్. జ్ఞానం తు ప్రమాణజన్యం. ప్రమాణం చ యథాభూతవస్తువిషయం. అతో జ్ఞానం కర్తుమశక్యం కేవలం

పూ. పక్షి: బ్రహ్మజ్ఞానముగూడ మానసికక్రియయే గదా?

సిద్ధాంతి · అట్లనుట సరికాదు. క్రియ బ్రహ్మజ్ఞానముకంటె విలక్షణము. వస్తుస్వరూపము నాధారము చేసికొనక పురుషచిత్త వ్యాపారము మాత్ర మాధారపడి యుండున దేదియో యది క్రియయన బడును. అదియెట్లన! యాగకాలమున నే దేవతనుద్దేశించి హవిస్సు గ్రహింపబడు చున్నదో యా దేవతను హోత వషట్కారము చేయుచు మనస్సున ధ్యానింపవలయును. సంధ్యాదేవతను మనస్సుచే ధ్యానింపవలయును అను మొదలగు వాక్యములయందు ధ్యాయేత్ ధ్యానము చేయవలయునను మానసికక్రియ విధి ప్రాప్తమగుచున్నది. ధ్యానమను విధిక్రియకు విషయమగు దేవత ప్రత్యక్షముగాదు. అట్టిదేవత కేవలవిధిప్రాప్తమై

జ్ఞానము క్రియలకంటె విలక్షణము

వస్తుతంత్రమేవ తత్; న చోదనాతంత్రం, నాపి పురుషతంత్రం; తస్మాన్మానసత్వేఽపి జ్ఞానస్య మహద్వైలక్షణ్యం. యథా చ 'పురుషో వావ గౌతమాగ్నిర్యోషా వావ గౌతమాగ్ని (ఛాం.5-7-81) రిత్యత్ర యోషిత్పురుషయోరగ్నిబుద్ధిర్మానసీ భవతి; కేవలచోదనాజన్యత్వాత్తు క్రియైవ సా పురుషతంత్రా చ. యా తు ప్రసిద్ధేఽగ్నావగ్నిబుద్ధిర్న సా చోదనాతంత్రా; నాపి పురుషతంత్రా. కింతర్హి? ప్రత్యక్షవిషయవస్తుతంత్రైవేతి విజ్ఞానమేవ తన్న క్రియా. ఏవం సర్వప్రమాణవిషయవస్తుషు వేదితవ్యం. తత్రైవం సతి

పురుషచిత్తవ్యాపారాధీన మగుచున్నది. ధ్యాన మనగా చింతనము. అదిమానసికమే అయినను పురుషచిత్తవ్యాపారాధీనమగుట వలన నద్దాని జేయుటకు, జేయకుండుటకు, నన్యథా చేయుటకుగూడ శక్యము. జ్ఞానము ప్రత్యక్షాదిప్రమాణజన్యము. ప్రమాణములు వస్తువున్నదానినియున్నట్లు తెలియ చేయును. వస్తుజ్ఞానము వస్త్వధీనముగనుక వస్తుస్వరూపము నతిక్రమించి చేయుటకుగాని చేయకుండుటకుగాని అన్యథా చేయుటకుగాని యశక్యము. వస్తుజ్ఞానము చోదనకుగాని పురుషతంత్రమునకుగాని విషయముగాదు. అందువలస నీ జ్ఞానము మానసికమైనను బ్రహ్మవస్తుజ్ఞానముకంటె నత్యంతము విలక్షణము. [ఇందులకు పంచాగ్నివిద్యనుంచి నిదర్శనములను జూపుచున్నారు.] పురుషుడే యగ్ని, స్త్రీయే యగ్ని యనుస్థలములయందు (ఛాం 5-7, 8-1) స్త్రీపురుషవిషయికమయిన యగ్నిబుద్ధి మానసికమగుచున్నది. స్త్రీపురుషులనగ్ని యని భావించుట, విధిప్రాప్తము పురుషాధీనముగూడ నగు

యథాభూతబ్రహ్మాత్మతత్త్వవిషయమపి జ్ఞానం న చోదనాతంత్రం. అతస్తద్విషయా లిఙ్గాదయశ్శ్రూయమాణా అప్యనియోజ్యవిషయత్వాత్కుంఠీభవంత్యుపలాదిషు ప్రయుక్తక్షురతైక్ష్ణ్యాదివత్,

---

చున్నది. ప్రసిద్ధమగు నగ్నియందు గలుగు నగ్నిబుద్ధి విధి చెప్పుటవలనగాని పురుషాధీనమగుటవలనగాని గలుగుటలేదు. మఱియేమన, ప్రత్యక్షప్రమాణమునకు విషయమగు నగ్ని వస్తువు నాధారముచేసికొని కలుగుచుండుటచే నీ జ్ఞానము క్రియారూపముగాదు. ఈవిధముగ ప్రమాణములవలన దెలియబడు సర్వవిషయములనుగూర్చియు నిటులనే దెలిసికొననగును. [అగ్నిని జూచినవు డగ్నిజ్ఞానము విధిచెప్పుటచేత గలుగుటలేదు. ఇది యగ్నియని యనుకొనెదనని పురుషభావమనుకొనదు. అగ్నిని చూచినపుడిది అగ్నియను జ్ఞానము వస్తుస్వరూపముచేతనే గలుగును. కాని పురుషునియందును స్త్రీయందును, అగ్నియను భావనమాత్రము విధిచే సంప్రాప్తమగుచున్నది. అగ్నియం దగ్నిజ్ఞానము వస్తుసిద్ధము. స్త్రీపురుషులయం దగ్నిజ్ఞానము విధిప్రాప్తము.] ఇట్లు యథాభూత బ్రహ్మాత్మవిషయమగు జ్ఞానము చోదనాధీనము గానేరదు. బ్రహ్మమపరిగ్రాహ్యము అపరిత్యాజ్యము. నగుటంజేసి యద్దానిగూర్చివినవచ్చు విధులు విధికి విషయము గానిదానిని గూర్చినవగుటవలన పాషాణమునందు ప్రయుక్తమగు కత్తి వాడివలె మొక్కబోవును. [పాషాణోపమానమద్వైతసిద్ధాంత ప్రతిష్ఠాస్థైర్యమును సగర్వముగ చాటుచున్నది.]

అహేయానుపాదేయవస్తువిషయత్వాత్ ।

కిమార్థాని తర్హి? 'ఆత్మావా అరే ద్రష్టవ్యశ్శ్రోతవ్య (బృ.4-2-1) ఇత్యాదీని వచనాని విధిచ్ఛాయాని స్వాభావికప్రవృత్తివిషయవిముఖీకరణార్థానీతి బ్రూమః. యో హి బహిర్ముఖః ప్రవర్తతే పురుష "ఇష్టం మే భూయాదనిష్టం మే మాభూ' దితి,

---

అ॥ బ్రహ్మవిషయమై వినబడు విధిబోధక లిఙ్గాది ప్రయోగముల కర్థమేమో చెప్పుచున్నారు.

వేదాంతములయందు వినబడు విధివాక్యముల ప్రయోజనము.

అట్లయినచో బ్రహ్మమునుగూర్చి చెప్పు విధివాక్యముల కేమి యర్థము? "ఆత్మ ద్రష్టవ్యము, శ్రోతవ్యము (బృ 4-2-1) అను స్థలముల వినబడు ద్రష్టవ్యము శ్రోతవ్యము అను మొదలగు ప్రయోగములు విధులను బోలియున్నవిగాని పై కారణములవలన వానికి విధ్యర్థము లేదు. స్వభావసిద్ధమగు పురుషప్రవృత్తికి హేతుభూతములగు విషయములనుండి యతనిని విముఖునిగా జేయుటకే యీవిధిచ్ఛాయల ప్రయోజనము చెప్పుచున్నాము. పురుషుడు బాహ్యవిషయదృష్టిగలవాడై ప్రవర్తించును. నాకెల్లపుడు నిష్టమే సంప్రాప్తము కావలెను, అనిష్టము తొలగవలెనని, యతడు గోరును. కాని వానివలన అత్యంతమగు పురుషార్థమును బొందలేకున్నాడు. "ఆత్మావా అరే ద్రష్టవ్యః" మొదలగు వాక్యములు అత్యంతమగు పురుషార్థమును గోరు పురుషుని స్వభావసిద్ధమగు కార్యకరణసంఘాతము

న చ తత్రాత్యంతికం పురుషార్థం లభతే. తమాత్యంతిక పురుషార్థ వాంఛినం స్వాభావికకార్యకరణసంఘాతప్రవృత్తిగోచరాద్వి ముఖీకృత్య ప్రత్యగాత్మస్రోతస్తయా ప్రవర్తయంతి 'ఆత్మావా ఽరే ద్రష్టవ్య' ఇత్యాదీని ।

తస్యాత్మాన్వేషణాయ ప్రవృత్తస్యా హేయమనుపాదేయం చాత్మతత్త్వముపదిశ్యతే— 'ఇదం సర్వం యదయమాత్మా' (బృ. 2-4-6) 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్త

నందలి ప్రవృత్తికి విషయమగు శబ్దాది బాహ్యవిషయప్రవాహమునుంచి మరల్చి ప్రత్యగాత్మ స్రోవంతులఁ బ్రవర్తింపజేయును. అనగా యథార్థమును గ్రహింపలేక యన్యమార్గమున బ్రవర్తించు పురుషబుద్ధిని సరియగు మార్గమునకు మరల్చును.

అ॥ ఇట్లాత్మజిజ్ఞాసోన్ముఖుడయిన వానికి విధిచ్ఛాయలగు వేదాంతములవలన గలుగు ప్రయోజనములు వివరించుచున్నారు.

వివ॥ ఆత్మాన్వేషణమునకున్ముఖుడయినవానికి హేయము అనుపాదేయమునగు నాత్మతత్త్వ ముపదేశింపబడుచున్నది. అదియెట్లన పరిదృశ్యమానమగునది యంతయు నేది గలదో యదియంతయు నీ యాత్మయే" (బృ 2-4-6) "ఎచట సర్వ మాత్మ యగుచున్నదో యచట నెవడు దేనిని దేనిచేత చూడవలెను? దేనిచేత తెలిసికొనవలెను. (బృ 4-5-15) [అనగా సర్వమాత్మయను జ్ఞానము గలవానికి తెలిసికొను

త్కేన కం పశ్యేత్తత్కేన కం విజానీయత్' (బృ. 4-5-15) విజ్ఞాతారమరే కేన విజానీయాదయమాత్మా బ్రహ్మే (బృ. 2-5-19) త్యేవమాదిభిః. యదప్యకర్తవ్యప్రధానమాత్మజ్ఞానం హానాయోపాదానాయ వా న భవతీతి తత్తథైవేత్యభ్యుపగమ్యతే. అలంకారో హ్యయమస్మాకం—యద్బ్రహ్మాత్మావగతౌ సత్యాం సర్వకర్తవ్యతాహానిః కృతకృత్యతా చేతి. తథాచ శ్రుతిః —"ఆత్మానం చేద్విజానీయాదయమస్మీతి పూరుషః, కిమిచ్ఛన్ కస్య కామాయ శరీరమనుసంజ్వరే" దితి, (బృ. 4-4-12) 'ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్

వాడు తెలియఁబడునది తెలిసికొను సాధనము మొదలగు భేదమంతయు నశించునని భావము.] ఈయాత్మయే బ్రహ్మము (బృ 2-5-19) అని యాత్మోపదేశము చేయఁబడుచున్నది. బ్రహ్మము క్రియాసాధ్యము కాకుండుటయే ముఖ్య లక్షణ మగుటవలన ఆత్మజ్ఞానము హానోపాదానయోగ్యము కాదని మేమంగీకరించెదము. బ్రహ్మమె ఆత్మయను జ్ఞానము గలుగుచుండగా సమస్త కర్తృత్వమునకు భంగము, కృతకృత్యతయుగూడ లభించుచున్నది. ఇదియె మాయద్వైతమున కలంకారము. [సర్వకర్తృత్వహాని యన సర్వకర్మసన్న్యాసమని యర్థము. సర్వకర్మ సన్న్యాసముచే నిరతిశయావాప్తిలక్షణ మగు మోక్షము గల్గుచున్నది. ఇదియే సర్వాభీప్సితార్థసిద్ధి.] ఈయర్థమును బోధించు శ్రుతు లుదాహరింపబడుచున్నవి. 'నేనే యీఆత్మ నయితినని పురుషుఁడు స్వస్వరూపమును దెలిసికొనినచో నేఫలమును గోరుచు నెవని ప్రీతికొఱకీశరీరముతో, తాదాత్మ్యమునొంది తపించును?' (బృ 4-4-12) [అనగా

స్యాత్కృతకృత్యశ్చ భారతే' (గీ.15-20) తి చ స్మృతిః. తస్మాన్న ప్రతిపత్తివిధి శేషతయా బ్రహ్మణః సమర్పణమ్ ।

యదపి కేచిదాహుః ప్రవృత్తినివృత్తివిధితచ్ఛేషవ్యతిరేకేణ కేవలవస్తువాదీ వేదభాగో నాస్తీతి, తన్న; ఔపనిషదస్య పురుషస్య అనన్యశేషత్వాత్. యోఽసావుపనిషత్స్వేవాధిగతః

స్వస్వరూపమే బ్రహ్మమని తెలిసినపుడు కామములుగాని కామిగాని లేడు. అందుచే శరీరతాదాత్మ్యనిమిత్తమగు సంతాపము లేదని శ్రుతి తాత్పర్యము.] బ్రహ్మమును తెలిసిన బుద్ధిమంతుడయినవాడు కృతకృత్యతను బడయగలడని భగవద్గీత పలుకుచున్నది. కనుక బ్రహ్మ ముపాసనావిధితో సంబంధించి బోధింపబడుటలేదు.

అ॥ ఇట్లు బ్రహ్మము మానసిక్రియావిషయముగాదని చూపబడినది. ఇక వేదైకాభినివిష్టులగు మరికొందఱి మతము నుద్ఘాటనముచేసి నిరాకరించుచున్నారు.

అయినను ప్రవృత్తినివృత్తిబోధకములగు విధివాక్యములుగా గాని వానికి అంగములుగాగాని గాక, కేవలవస్తువును బోధించు వేదభాగ మెద్దియు లేదని కొంతమంది బల్కుచున్నారు. [ఈవాక్యమున కర్థమేమి ? అట్టి వస్తువు అత్యంతము లేదనియా ? ఉన్నను, విధికి అంగముగామాత్రమున్నదనియా ? మొదటి వికల్పమునకు సమాధానము చెప్పుచున్నారు.] ఉపనిషద్బోధితు డగు పురుషుడు దేనికిని అంగముగా గాక స్వతంత్రముగనే యుపదేశింపబడు

పురుషోఽసంసారీ బ్రహ్మస్వరూపః ఉత్పాద్యాదిచతుర్విధద్రవ్యవిలక్షణః స్వప్రకరణస్థోఽనన్యశేషో నాసౌ నాస్తి నాధిగమ్యత ఇతి వా వదితుం శక్యం 'స ఏష నేతి నేత్యాత్మే' (బృ. 3-9-25)

చున్నారు. ఉపనిషదోపబోధితుడగు పురుషుడు అసంసారి యగు బ్రహ్మము. ఉత్పాద్యము, ఆప్యము, వికార్యము, సంస్కార్యమను చతుర్విధమగు ద్రవ్యముకంటె విలక్షణము. ఉపనిషత్తులచేతమాత్రమే అది తెలియ

భూతవస్తువు వేదముచే తెలియబడుచున్నది.

గలదు. అది దేనికిని అంగము గానిది. ఈ విధమగు బ్రహ్మము లేదు. తెలియబడలేదని, వచించుటకు శక్యము గాదు. ఆపురుషు డపరోక్షముగ దెలియబడు నీయాత్మయే. బుద్ధిగోచరమగు ప్రతివస్తువు "ఇది గాదు, ఇది గాదని" (బృ. 3-9-26) యీపురుషునినుండి నిషేధింపబడుచున్నది. ఇచట యాత్మశబ్దము వినవచ్చుటచే నతడు లేడనిగాని తెలియరానివాడనిగాని యనవీలులేదు. [బుద్ధిగోచరమగు నితరవస్తువులవలెనే ఆత్మను యిదిగాదు, యిదిగాదని తోసి బుచ్చుటకు శక్యముగాదు. ఏలనన నితరవస్తువుల నిదిగాదిది గాదని నిరాకరించువాడే యాత్మ యగుచున్నాడు. అత డసంసారి గనుక క్రియాశేషత్వము. నిరాకరింపబడుచున్నది. బ్రహ్మశబ్దము నిరవధికపూర్ణత్వమును చెప్పుచున్నది. ఉత్పాద్యాదిచతుర్విధద్రవ్యవిలక్షణమనుటచే బ్రహ్మమునకు క్రియా

త్యాత్మశబ్దాదాత్మనశ్చ ప్రత్యాఖ్యాతుమశక్యత్వాత్ ।

పూ. పక్షీ : నన్వాత్మాహంప్రత్యయవిషయత్వాదుపనిషత్స్వేవ విజ్ఞాయత ఇత్యనుపపన్నం ।

సిద్ధాంతీ : న, తత్సాక్షిత్వేన ప్రత్యుక్తత్వాత్. న హ్యహంప్రత్యయవిషయకర్తృవ్యతిరేకేణ తత్సాక్షీ సర్వభూతస్థస్సమ ఏకః కూటస్థనిత్యః పురుషో విధికాండే తర్కసమయే వా కేనచిదధిగతః

కర్మత్వము త్రోసివేయబడుచున్నది.] ఆత్మ అహం అను జ్ఞానమునకు విషయమై లోకములో నెల్లరకు తెలిసినదగుటచేత నుపనిషత్తులచేతనే యది తెలియదగినదని యనవీలులేదనుట సరిగాదు.]

పూ. పక్షి. ఆత్మ అహం అను జ్ఞానమునకు విషయమై లోకములో నెల్లరకు తెలిసినదగుటంచేసి ఉపనిషత్తులవలెనే తెలియవచ్చుచున్నాడనుట సంభవము కాదుగదా?

సిద్ధాంతి. అహం ప్రత్యయమునకు విషయమై దేహేంద్రియసంఘాత కర్తృత్వాదివిశిష్టమగు నేజీవాత్మగలడో యతడు సాక్షియు నౌపనిషదుఁడునగు పురుషుడని ప్రత్యుత్తరము చెప్పబడినది. [ఆత్మ అస్మత్ప్రత్యయముచే నుపలక్షితమై, సర్వలోక వ్యవహారమునకు సాక్షిగా నున్నాడని యధ్యాసభాష్యమున వివరింపబడినది. ఆతని దెలిసికొనుట కుపనిషత్తులే ప్రమాణములు. ప్రమాణాంతరము లెవ్వియును లేవు. పరమాత్మయొక్క యుపాధిగతరూపము జీవుడు.] అహం ప్రత్యయవిషయమగు కర్తకు భిన్నము. అతనికి సాక్షిభూతము, సర్వభూతగతము,

సర్వస్యాత్మా. అతస్స న కేనచిత్ప్రత్యాఖ్యాతుం శక్యో విధిశేషత్వం వా నేతుం, య ఏవ నిరాకర్తా తస్యైవాత్మత్వాత్. ఆత్మత్వాదేవ చ సర్వేషాం న హేయో నాప్యుపాదేయః. సర్వం హి వినశ్యద్వికారజాతం పురుషాంతం వినశ్యతి. పురుషో హి వినాశహేత్వభావాదవినాశీ విక్రియాహేత్వభావాచ్చ కూటస్థనిత్యః అత ఏవ నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావః. తస్మాత్ 'పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరా గతిః' (కాఠ 1-3-4) 'తం త్వౌపనిషదం పురుషం

శిలాభూతసమానము, ఏకము, కూటస్థనిత్యము, నగు పురుషుడు విధికాండమునందుగాని తర్కనిబంధనమునగాని, దెలియరాడు. ఆతడు సర్వమున కాత్మభూతుడు. కనుక నతని నిరాకరించుటకుగాని విధికి అంగమని చెప్పుటకుగాని యెవరికిని శక్యముగాదు. అందరికి నాత్మభూతుడగుటవలన అతడు హేయముగాదు. ఉపాదేయముగాదు. [ప్రపంచమునందలి వస్తువులన్నియు నాత్మకొఱ కుపయోగములగుచున్నవి. ఆత్మనుపయోగించు నితరవస్తు వేదియు లేదు. మనకంటె భిన్నమగు వస్తువు మనకు హేయముగాని యుపాదేయముగాని గావచ్చునుగాని మనకు మనము హేయోపాదేయము గానేరము,] మనుజులందరాత్మస్వరూపులే. పురుషునివఱకుగల వికారజాతమంతయు నశ్వరస్వభావము గలదై నశించును. పురుషుడన్ననో వినాశకారణము లేకుండుటచే నవినాశి యగుచున్నాడు. వికారకారణము లేకుండుటవలన కూటస్థనిత్యము. అందువలన నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావము. అందువలన "పురుషునికంటె శ్రేష్ఠమయిన దెద్దియును లేదు. అతడే సమస్త

పృచ్ఛామీ'తి (బృ. 3-9-26) చౌపనిషదత్వవిశేషణం పురుషస్యో పనిషత్సు ప్రాధాన్యేన ప్రకాశ్యమానత్వాదుపపద్యతే. అతో భూతవస్తుపరో వేదభాగో నాస్తీతి వచనం సాహసమాత్రం. ।

యద్యపి శాస్త్రతాత్పర్యవిదామనుక్రమణం. 'దృష్టో హి తస్యార్థః కర్మావబోధన'మిత్యేవమాది తద్ధర్మజిజ్ఞాసావిషయత్వాద్విప్రతిషేధ

మునకు పరమావధి. అతడే సర్వమున కుత్కృష్టమగు గమ్యస్థానము." (కా 1-3-11) అని శ్రుతి పురుషునియొక్క యవినాశిత్వనిత్యత్వపరమావధిత్వములను జెప్పుచున్నది. ఉపనిషదో్భధితమగు నాసుప్రసిద్ధపురుషుని నిన్నడుగుచున్నానను (బృ 3-1-26) [యాజ్ఞవల్క్య వచనమునందు వినబడు] ఔపనిషదత్వవిశేషణము, పరమాత్మ యుపనిషత్తులయందు ప్రధానముగా తెలియుచున్నపుడే యన్వర్థమగును. కనుక భూతవస్తువునుగూర్చి దెలియజేయు వేదభాగ మెద్దియు లేద నుట సాహసమాత్రమే యగుచున్నది.

అ॥ వేదమంతయు క్రియాపరమను పూర్వమీమాంసకమతమునకు అద్వైతమతమునకును విరోధములేదని వివరించుచున్నారు.

అయినను, కర్మనుగూర్చి బోధించుటయే శాస్త్రముయొక్క యర్థముగా కాన్పించుచున్నదని యను శాస్త్రమును గుర్తెరిగినవారి యర్థవిధానము ధర్మజిజ్ఞాసావిషయమగుటచే విధినిషేధశాస్త్రమునందే వారి ముఖ్యతాత్పర్యమని గ్రహింపనగును. "ఆమ్నాయముల కన్నిటికిని క్రియమాత్రమే

శాస్త్రాభిప్రాయం ద్రష్టవ్యం. అపిచ 'ఆమ్నాయస్య క్రియార్థత్వాదానర్థక్యమతదర్థానా' మిత్యేతదేకాంతేనాభ్యుపగచ్ఛతాం భూతోపదేశానామానర్థక్యప్రసంగః. ప్రవృత్తినివృత్తివ్యతిరేకేణ భూతం చేద్వస్తూపదిశతి భవ్యార్థత్వేన కూటస్థనిత్యం భూతం నోపదిశతీతి కో హేతుః. న హి భూతముపదిశ్యమానం క్రియా భవతి.।

ఆత్మోపదేశవాక్యములు క్రియాసంబద్ధములు కావచ్చును.

ప్రయోజనమగుటవలన అట్టి యర్థమును బోధింపని వేద వాక్యములు తప్పక నిరర్థకములని" తలంచువారి వాదమునందు, కర్మ కాండమునకు సంబంధించు భూత వస్తువుల నుదాహరించు వేద వాక్యము లన్నియు నిరర్థకములు కావలెను. [దధ్నా జుహోతి దధిచే హోమము చేయవలెను; ఆజ్యమవేక్షతే–ఆజ్యమును చూచుచున్నది; మొదలగు స్థలములయందు వినవచ్చు దధి, ఆజ్యము మొదలగు భూతవస్తువులను బోధించు పదములు నిరర్థకములు కావలెను. పై వాక్యములు క్రియను విధించుటలేదు. భూతవస్తువులను మాత్రముదాహరించుచున్నవి.] వేదములు ప్రవృత్తినివృత్తులతో సంబంధింపని దధిమొదలగు భూతవస్తువులనుమాత్రము చెప్పినచో ఆవిధమున కూటస్థ నిత్యము భూతవస్తుమాత్రమునగు పరబ్రహ్మమును చెప్పలేవనుటకు కారణమేమి? ఉపదేశింపబడు భూతవస్తువు క్రియ కానేరదుగదా!

పూర్వ. పక్షీ : అక్రియాత్వేఽపి భూతస్య క్రియాసాధనత్వాత్క్రియార్థ ఏవ భూతోపదేశ ఇతి చేత్. ।

సిద్ధాంతీ : నైష దోషః. క్రియార్థత్వేఽపి క్రియానిర్వర్తనశక్తిమద్వస్తూపదిష్టమేవ. క్రియార్థత్వం తు ప్రయోజనం తస్య. న చైతావతా వస్త్వనుపదిష్టం భవతి. ।

పూ.పక్షీ : భూతవస్తువు క్రియ కాకపోయినను, క్రియకు సాధనమగుటవలన భూతోపదేశము క్రియార్థమే అగుచున్నది. [దధ్నా జుహోతి యను వాక్యము విధివాక్యము కాకపోయినను, అచట నుదాహరింపబడిన దధి జుహోతి అను క్రియకు సాధనమగుచుండుటచే ఆవాక్యము క్రియార్థమె అగుచున్నది]. గనుక భూతార్థము నుపదేశించు వేదవాక్యము లనర్థకములు గావు.

సిద్ధాంతి : ఇదియొక దోషము గాదు. భూతవస్తువు క్రియకు సంబంధించియే యర్థవంతము కావచ్చునుగాక. అయినను ముందు భూతవస్తు వుపదేశింపబడుచున్నది. తరువాత నాకానాక క్రియను నిర్వర్తించుట కాభూతవస్తువు శక్తివంతమై యున్నదని చెప్పబడుచున్నది. క్రియాసంబంధమద్దాని ప్రయోజనముగ నుపదేశింపబడినది. అంతమాత్రము చేత వస్తువు స్వయముగా నుపదేశింపబడకపోలేదు, క్రియానిర్వర్తనమును గోరి యుపదేశింపబడినంతమాత్రముచేత భూతవస్తువు భూతవస్తువు గాకపోదు.

పూ. పక్షి : యది నామోపదిష్టం కిం తవ తేన స్యాదితి. ।

సిద్ధాంతి : ఉచ్యతే, అనవగతాత్మవస్తూపదేశశ్చ తథైవ భవితుమర్హతి; తదనగత్యా మిథ్యాజ్ఞానస్య సంసారహేతోః నివృత్తిః ప్రయోజనం క్రియత ఇత్యవిశిష్టమర్థవత్త్వం క్రియాసాధనవస్తూపదేశేన ।

పూ. పక్షి : "వేదముచే భూతవస్తువుపదిష్టమగుగాక! అందువలన మీ కేమి ప్రయోజనము ?

సిద్ధాంతి : భూతవస్తూపదేశము క్రియాచరణమునకు ప్రయోజనకారి అయినట్లే పొందబడనిదియు సిద్ధమయినదియు నగు నాత్మవస్తూపదేశము గూడ క్రియయందు ప్రయోజన కారియగుచున్నది. ఆత్మవస్తువును బడయుటచేత సంసార హేతువగు మిథ్యాజ్ఞానము నశించును. మిథ్యాజ్ఞాన నివృత్తి రూపమగు ప్రయోజనముండుటవలన నర్థవత్త్వము రెండింటికి సమానమే అగుచున్నది.

అ॥ వేదాంతములు సిద్ధవస్తుబోధకములనియు, సిద్ధమగు బ్రహ్మజ్ఞానము మిథ్యాజ్ఞాననివృత్తి క్రియారూపమగు ప్రయోజనమనియు, ప్రతిబందిచే పూర్వపక్షమునకు సమాధానము చెప్పబడినది. ఇపుడు పూర్వబందిని వదలి వేదాంతములు భావరూపమగు క్రియతో సంబంధములేకనే యర్థవంతములగుచున్నవని కర్మకాండవాక్యోదాహరణముచే చూపుచున్నారు. ప్రతివాది చెప్పునది అంగీకరించి దానిని బట్టి యాతని వాదలోపమును చూపుట ప్రతిబందివాదమందురు.

అపి చ 'బ్రాహ్మణో న హంతవ్య' ఇతి చైవమాద్యా నివృత్తిరుపదిశ్యతే. న చ సా క్రియా నాపి క్రియాసాధనం. అక్రియార్థానాముపదేశోఽనర్థకశ్చేత్ 'బ్రాహ్మణో న హంతవ్య' ఇత్యాదినివృత్త్యుపదేశానామానర్థక్యం ప్రాప్తం. తచ్చానిష్టం, న

మఱియు "బ్రాహ్మణుడు చంపదగడు" అను మొదలగు వాక్యములయందు క్రౌర్యాచరణమునుండి నివృత్తి యుపదేశింపబడుచున్నది. నివృత్తియనునది క్రియకాదు. క్రియాసాధనముకాదు. [చంపుటకై బాణము నెక్కుపెట్టి గుఱిచూచుచున్నాడు. వలదు, వలదు బాణము వదలుకుమని కేక వినబడినది, ఎక్కుపెట్టిన బాణమును క్రిందికి జారవైచెను. ఇది భావరూపమగు క్రియకాదు. క్రియాసాధనముగాదు.] క్రియాబోధకములుగాని వాక్యము లనర్థకములయినచో, బ్రాహ్మణోన హన్తవ్యః మొదలగు నివృత్తిని నుపదేశించు వేదవాక్యముల కానర్థక్యము సంభవించును. ఇది యెవరికి నిష్టముగాదు. 'నహన్తవ్యః' అను వాక్యమునకు హననము చేయరాదని నిషేధరూపముగ క్రియకర్థము చెప్పుదుము, అహననమును జేయవలయునని యర్థకల్పనము చేయ నఞ్ [అనగా నకారము] తో గూడిన క్రియలుగూడ క్రియార్థములయి ఆమ్నాయస్య క్రియార్థత్వాదను వాక్యమున కర్థ సమన్వయము కుదురునందుము' అని చెప్పవీలులేదు. స్వభావముచే నొకనికి హననక్రియ యందనురాగము గల్గుచున్నది.

నిషేధవాక్యములు క్రియను బోధించుటలేదు. అనార్థకములగుచున్నవి

చ స్వభావప్రాప్తహంత్యర్థానురాగేణ నఞః శక్యమప్రాప్తక్రియార్థత్వం కల్పయితుం హననక్రియానివృత్త్యౌదాసీన్యవ్యతిరేకేణ. నఞశ్చైష స్వభావః యత్స్వసంబంధినోఽభావం బోధ

హననము చేయకూడదనునది వేదముచేతనుమాత్రము దెలియుచున్నదిగాని మఱియెక్కడను దెలియుటలేదు. నఞ్ తో కూడిన హన్యాత్ అను క్రియచేత చంపకూడదను అర్థము దెలియుచున్నది. గనుక నఞ్ కు క్రియార్థము చెప్పవీలులేదు. నఞ్ క్రియచే బోధింపబడు హననక్రియనుండి మరలుట క్రియారూపముగాక యుదాసీనభావ మగుచున్నది. ఇందుకు వ్యతిరేకముగ నఞ్ కు క్రియార్థత్వము కల్పింప శక్యము గాదు. నఞ్ పదము తనకు సంబంధించియున్న క్రియ యొక్క అభావమును బోధించుట ఆశబ్దస్వభావము. ఆ భావ బుద్ధి యుదాసీనకారణము [అజ్ఞుడగు బాలుడు పాము నోటిలో చేయి పెట్టబోవుచుండగా "సర్పాయాంగులిం దద్యాత్" పామునోటిలో వ్రేలుపెట్టవద్దని పెద్దలు నివారించుచున్నారు. అంతకుపూర్వము దెలియని శబ్దాత్మకమగు నీ యుపదేశమును బాలుడువిని యిట్టిపని తనకనిష్టమని గ్రహించుచున్నాడు.] నఞ్ శబ్ద మనిష్టమునుమాత్రము తెలియచేయుచున్నది. అటులనే నహన్యాత్ అను పదము నిషిద్ధకార్యము లనిష్టకారణములని మాత్రము బోధించుచున్నవి. ఇట్టిజ్ఞానము గలిగినపుడు నిషిద్ధకార్యములు బుద్ధిలోనుండి తొలగుచున్నవి. అనగా స్వభావసిద్ధముగ రాగప్రాప్తములగు క్రియ లాపాతముగ రమణీయములయినను

యతీతి. అభావబుద్ధిశ్చౌదాసీన్యే కారణం, సా చ దగ్ధేంధనాద్యగ్నివత్స్వయమేవోపశామ్యతి. తస్మాత్ప్రసక్తక్రియానివృత్త్యౌదాసీన్యమేవ 'బ్రాహ్మణో న హంతవ్య' ఇత్యాదిషు ప్రతిషేధార్థం

నిషేధకవాక్యార్థాలోచనచే నకార్య మనిష్టదాయకమని దెలిసి వానియందు ప్రవృత్తిలేకపోవుచున్నది. ప్రవృత్తికార్యమునుండి నివృత్తియు గల్గుచున్నది అనగా మనస్సు ఔదాసీన్యమును బొంద నభావబుద్ధి యింధనము లేని యగ్నివలె స్వయముగా నుపశమించును. అందువలన 'బ్రాహ్మణో న హంతవ్యః' ఇత్యాదినిషేధవాక్యములు ప్రసక్తమయిన క్రియయొక్క నివృత్తిరూపమగు నౌదాసీన్యమునకు కారణములగుటవలన ప్రతిషేధమాత్రము వానికి యర్థమని తలంచుదుము. నఞ్ శబ్దము [తనకు సంబంధించిన క్రియయొక్క యభావమును బోధింపక] ప్రజాపతివ్రతాదులయందు మరియొకయర్థమును బోధించుచున్నది [వటువుయొక్క వ్రతముల నుదాహరించుచు 'నేక్షేతోద్యంతమాదిత్యం' ఉదయించుచున్న సూర్యుని చూడవలదను నుపదేశమునందు వినబడు నఞ్ప్రయుక్తమగు నీక్షణక్రియకు అనీక్షణమును చేయవలయునను విధ్యర్థకల్పనముచేసి ఉపదిష్టమగు వ్రతప్రకరణబలముచేత సంధ్యాసంకల్పము కర్తవ్యమని యర్థము గ్రహింపబడుచున్నది.] అందువలన పురుషార్థమున కుపయోగింపని ఉపాఖ్యానములు మొదలగు భూతార్థవాదములనుగూడ ఆనర్థక్యసూత్రము చెప్పుచున్నట్లు తెలియనగును [వేదమునందు విధులకంగముగ వినబడువాక్యములలో కొన్ని విరుద్ధా

మన్యామహే, అన్యత్ర ప్రజాపతివ్రతాదిభ్యః. తస్మాత్పురుషార్థానుపయోగ్యుపాఖ్యానాది భూతార్థవాదవిషయమానర్థక్యాభిధానం ద్రష్టవ్యం ।

ర్థములను బోధించును. "ఆదిత్యుడు యూపము"నునది యిందు కుదాహరణము. అగ్ని చలికి ఔషధమను మొదలగువాక్యము లదృష్టార్థమును బోధించును. "సోఽరోదీత్" అను మొదలగు పురుషార్థమున కుపయోగింపనట్టి వాక్యములు నిరర్థకములు గాకుండుటకై స్తావకపరములై విధివాక్యములతో బొందు పరుపబడుచున్నవి, కనుక నఞ్ పదము తనకుసంబధించిన క్రియ యొక్క అభావమును మాత్రము చెప్పదు. వేదములు క్రియా పరములను సూత్రబలమువలన క్రియలను బోధింపని వాక్యము లప్రమాణములు కావనియు, విధివాక్యములతో సంబంధము గలిగి ప్రమాణము లగుచున్నవనియు సూచించుటకు ఆనర్థక్యమను పదమాసూత్రమున వాడబడినది. నిషేధవాక్యములు దుఃఖాభావమును చెప్పుటయందు ప్రమాణము లైనట్లే వేదాంతములు గూడ బ్రహ్మను గూర్చి ప్రమాణము లగుచున్నవి.] .

అ॥ వేదాంతములు సిద్ధమగు బ్రహ్మమును బోధించుగాక. బ్రహ్మము పురుషార్థము కాదుగనుక నద్దాని దెలిసికొన నవసరములేదను మరియొక పూర్వపక్షము నుపపాదించి సమాధానమును చెప్పుచున్నారు.

. సిద్ధాంతీ : యదప్యుక్తం కర్తవ్యవిధ్యనుప్రవేశమంతరేణ వస్తుమాత్రముచ్యమానమనర్థకం స్యాత్ 'సప్తద్వీపా వసుమ'తీ త్యాదివదితి తత్పరిహృతం. 'రజ్జురియం నాయంసర్ప' ఇతివద్వస్తుమాత్రకథనేఽపి ప్రయోజనస్య దృష్టత్వాత్ ।

మాధ్యమికః : నను శ్రుతబ్రహ్మణోఽపి యథాపూర్వం సంసారిత్వదర్శనాన్న రజ్జుస్వరూపకథనవదర్థ వత్త్వమిత్యుక్తం ।

సిద్ధాంతీ : అతోఽచ్యతే. — నావగతబ్రహ్మాత్మభావస్య

కర్తవ్యవిధితో సంబంధమును కల్పింపక కేవల వస్తుమాత్రమును బోధించు వేదాంతవాక్యములకు భూమి సప్తద్వీపములు గలది యనువాక్యమునకు వలె ఆనర్థక్యమే సంప్రాప్తమగునను నాక్షేపణ మింతకుపూర్వమే పరిహరింపబడినది. ఇది రజ్జువుగాని సర్పముగాదని వస్తుమాత్రమును చెప్పటచేతనుగూడ ప్రయోజనము కాన్పించుచున్నదని చూపబడినది.

బ్రహ్మవస్తుమాత్ర జ్ఞానప్రయోజనము.

మాధ్యమికుడు : బ్రహ్మమునుగూర్చి శ్రవణముచేసిన వానియందుగూడ సంసారిత్వము కాన్పించుటవలన రజ్జుస్వరూపకథనము ప్రయోజనకారియయినట్లు వస్తుమాత్రకథనము ప్రయోజనకారి కాదుగదా' యని యాక్షేపింపబడుచున్నది.

సిద్ధాంతి : ఇచట చెప్పుచున్నాము. బ్రహ్మాత్మభావమును బొందినవానికి పూర్వమువలెనే సంసారిత్వము కనుపడు

యథాపూర్వం సంసారిత్వం శక్యందర్శయితుం బ్రహ్మాత్మభావవిరోధాత్. న హి, శరీరాద్యాత్మాభిమానినో దుఃఖభయాదిమత్త్వం దృష్టమితి, తస్యైవ వేదప్రమాణజనితబ్రహ్మాత్మావగమే తదభిమాననివృత్తౌ తదేవ మిథ్యాజ్ఞాననిమిత్తం దుఃఖభయాదిమత్త్వం భవతీతి శక్యం కల్పయితుం. న హి, గృహస్థస్య ధనినో ధనాభిమానినో ధనాపహారనిమిత్తం దుఃఖం దృష్టమితి, తస్యైవ ప్రవ్రజితస్య ధనాభిమానరహితస్య తదేవ ధనాపహారనిమిత్తం దుఃఖం భవతి. న చ కుండలినః కుండలిత్వాభిమాననిమిత్తం సుఖం దృష్టమితి తస్యైవ కుండలవియుక్తస్య కుండలిత్వాభిమానహీనస్య తదేవ

చున్నదని చెప్పశక్యముగాదు. ప్రమాణ భూతము లగు వేదాంతవాక్యశ్రవణముచేత సంప్రాప్తమైన బ్రహ్మభావము సంసారిత్వమునకు విరోధము. శరీరమే యాత్మయను నభిమానముగలవాని దుఃఖభయాదులకు కారణము కనుబడుటచే ఆతనికే వేదప్రమాణజన్యమగు బ్రహ్మభావము సంప్రాప్తమయి శరీరాత్మాభిమానము నివర్తించుచుండగా మిథ్యాజ్ఞానముచే గల్గుచున్న పూర్వదుఃఖభయాదుల గలిగి యున్నాడని కల్పించుటకు శక్యముగాదు. ధనాభిమానముగల ధనికుని ధన మపహరింపబడినపుడు దుఃఖము గల్గుచున్నదని అతడే సన్యసించి ధనమునంతయు పరిత్యజించినపుడు ధనాపహారనిమిత్తమగు దుఃఖ మతనికి గలుగనేరదు. తనకుగల కుండలములయం దభిమానముచే సంతసించుచున్నవాడు తనకు కుండలములు లేక వానియందభిమానముపోయినపుడు కుండలములు గలిగియుండుటచే గలుగు సంతోషమును కలిగి

కుండలిత్వనిమిత్తం సుఖం భవతి. తదుక్తం శ్రుత్యా-'అశరీరం వావ సంతం న ప్రియాప్రియే స్పృశత ఇతి. (ఛాం. 8-12-1)

శరీరే పతితే అశరీరత్వం స్యాన్న జీవిత ఇతి చేత్,న, సశరీరత్వస్య మిథ్యాజ్ఞాననిమిత్తత్వాత్. న హ్యాత్మనశ్శరీరాత్మాభిమానలక్షణం మిథ్యాజ్ఞానం ముక్త్వా అన్యతస్సశరీరత్వం శక్యం కల్పయితుం. నిత్యమశరీరత్వమకర్మనిమిత్తత్వాదిత్యవోచామ. తత్కృతధర్మాధర్మనిమిత్తం సశరీరత్వమితి చేత్,న, శరీరసం

యుండదు. [అనగా సుఖదుఃఖములు అహంమమాభిమాన నిమిత్తములు. అట్టి యహంమమాభిమానములు లేనపుడు సుఖదుఃఖములకు కారణములేదని తాత్పర్యము.] 'శరీరాభిమానములేని యాత్మజ్ఞానిని సుఖదుఃఖములంటవు' (ఛాం. 8-12-1) అనుశ్రుతివలన శరీరాభిమానమే సుఖదుఃఖకారణమని దెలియుచున్నది.

అ॥ శ్రుతియందు జెప్పబడిన యశరీరత్వమన నేమియో పూర్వపక్షసమాధానరూపమున వివరింపబడుచున్నది.

శరీరము పడిపోవుచుండగా అశరీరత్వము సంభవమగునుగాని జీవించియుండగా సంభవింపదనుట సరిగాదు.

అశరీరత్వము

శరీరాభిమానమునకు మిథ్యాజ్ఞానమే కారణము. ఆత్మయొక్క శరీరతాదాత్మ్యాభిమానమే మిథ్యాజ్ఞానలక్షణము. అట్టి మిథ్యాజ్ఞానమును వదలినవాని సశరీరత్వమునకు వేరుకారణము కల్పించుట శక్యముగాదు. [అనగా దేహము నిలిచియుండుట సశరీరత్వము, నశించుట యశరీరత్వమని చెప్పుటకు వీలులేదు. శరీరమునందు, తాదా

బంధస్యాసిద్ధత్వాద్ధర్మాధర్మయోరాత్మకృతత్వాసిద్ధేః. శరీరసంబంధస్య ధర్మాధర్మయోస్తత్కృతత్వస్య చేతరేతరాశ్రయత్వప్రసంగాదంధపరంపరైషానాదిత్వకల్పనా క్రియాసమవాయాభావాచ్చాత్మనః కర్తృత్వానుపపత్తేః. సన్నిధానమాత్రేణ రాజప్రభృతీనాం దృష్టం కర్తృత్వమితి చేన్న, ధనదానాద్యుపార్జితభృత్యసంబంధిత్వాత్తేషాం కర్తృత్వోపపత్తేః న త్వాత్మనో ధన

త్వాద్యభిమానము శరీరత్వము, తదభావ మశరీరత్వమని పరమార్థము.] అశరీరత్వమె ముక్తి. అది కర్మజన్యముగాదు, స్వాభావికము నిత్యమునని వెనుక చెప్పియున్నాము. మనుజులాచరించు ధర్మాధర్మములచే సశరీరత్వము సంభవించుచున్నదనుట సరికాదు. శరీరమునకును ఆత్మకును సంబంధము సిద్ధించుటలేదు. ధర్మాధర్మము లాత్మకృతములు గానేరవు. [అనగా నాత్మ ధర్మాధర్మముల నాచరింపలేదు. వాక్కు బుద్ధి శరీరారంభము మొదలగువానిచే నవి పుట్టుచున్నవి.]

శరీరసంబంధముచే ధర్మాధర్మాచరణము, ధర్మాధర్మాచరణముచే శరీరసంభవము ఇట్లన్యోన్యాశ్రయముగలిగి ధర్మాధర్మము లాత్మకృతములయినచో నీ యనాదిత్వకల్పన మంధపరంపరను బోలినదగుచున్నది. క్రియతో సంబంధము లేకుండుటచే నాత్మకు కర్తృత్వ మసంభవమగుచున్నది. రాజభృత్యులు చేయు పరిపాలనాదికర్తృత్వము సన్నిధానముచే రాజునకు సంబంధించుచున్నదిగదా? [రాజసేనలు గెలిచిన యుద్ధవిజయము రాజునకు సంక్రమించి రాజు గెలిచినాడను

దానాదివచ్ఛరీరాదిభిః స్వస్వామిభావసంబంధనిమిత్తం కించిచ్ఛక్యం కల్పయితుం. మిథ్యాభిమానస్తు ప్రత్యక్షస్సంబంధహేతుః. ఏతేన యజమానత్వమాత్మనో వ్యాఖ్యాతం।

అత్రాహుః, దేహాదివ్యతిరిక్తస్యాత్మనః ఆత్మీయే దేహాదావహమభిమానో గౌణో న మిథ్యేతి. న ప్రసిద్ధవస్తుభేదస్య గౌణత్వ

చున్నాముగదా అటులనే.] శరీరాదుల కర్తృత్వము సన్నిధానముచే నాత్మకు చెందుచున్నది యనవచ్చునుగదా యనిన నదియు సరికాదు. ధనదానాదులచే సంపాదింపబడిన రాజభృత్యసంబంధమువలన భృత్యకర్తృత్వము రాజునందు కల్పించుట యుక్తిసహము కావచ్చును. ధనదానాదులవలన రాజభృత్యులకునువలె నాత్మకు శరీరాదులతో స్వస్వామిసంబంధకారణమును కొంచముగూడ కల్పించుటకు శక్యము గాదు. మిథ్యారూపమగు తాదాత్మ్యాభిమానమే శరీరమునకును ఆత్మకునుగల సంబంధమునకు ప్రత్యక్షమగు కారణము. ఈ శాస్త్రార్థముచే ఆత్మకు యాగాదులయందు యజమానత్వముగూడ శరీరతాదాత్మ్యాభిమాన సంపన్నమగుటచే మిథ్యామాత్రమే యగుచున్నదని వ్యాఖ్యానింపబడుచున్నది.

అ॥ ఆత్మకు దేహమునందు గల యభిమానము గౌణముగాని మిథ్యగాదను విషయము తరువాత విచారింపబడుచున్నది.

వివ॥ దేహముకంటె వ్యతిరిక్తునగు నాత్మకు దేహాదులయందు గల యభిమానము గౌణముగాని మిథ్యగాదని

ముఖ్యత్వప్రసిద్ధేః, యస్య హి ప్రసిద్ధో వస్తుభేదః యథా కేసరాదిమానాకృతివిశేషోఽన్వయవ్యతిరేకాభ్యాం సింహశబ్దప్రత్యయభాఙ్ముఖ్యోఽన్యః ప్రసిద్ధః తతశ్చాన్యః పురుషః ప్రాయికైః క్రౌర్యశౌర్యాదిభిస్సింహగుణైస్సంపన్నప్సిద్ధః, తస్య పురుషే సింహశబ్దప్రత్య

దేహాభిమానము మిథ్యగాని గౌణముకాదు.

కొంతమంది పల్కుచున్నారు. ఇట్లుబల్కుట క్రమముగాదు. [ఏదో యొకగుణసామ్యముచే నొకవస్తువు మరియొక వస్తువని వర్ణించుట గౌణమనబడును.] రెండు సుప్రసిద్ధమైన వస్తువుల భేదమునకు గౌణత్వముఖ్యత్వ ప్రసిద్ధి సంభవించును. కేసరములతోగూడిన యాకారవిశేషము గలది సింహము. అదిలేనిది సింహముగాదని యన్వయ వ్యతిరేకములచే సింహమను శబ్దమునకును జ్ఞానమునకు విషయమైన మృగవిశేషమునందు సుప్రసిద్ధమైన వస్తువిశేషము కాన్పించుచున్నది. ఇట్టి యాకారగుణములు లేని మరియొకవస్తువు దానికంటె భిన్నమై సుప్రసిద్ధము. ప్రాయకముగ క్రౌర్యశౌర్యాది సింహగుణసంపన్నుడగు పురుషునియందు వాడబడు సింహ శబ్దము దానిచేగలుగు జ్ఞానముగూడ గౌణములగుచున్నవి. అప్రసిద్ధవస్తుభేదమునందు గౌణము వర్తింపదు. సుప్రసిద్ధమగు వస్తుభేదము లేనిచోట ప్రయోగింపబడు మరియొకశబ్దమునకు దానిచేగలుగు జ్ఞానమునకు గౌణత్వము సంభవింపదు. భ్రాంతియే యచట కారణమగును. గుడ్డిచీకటియందు చూడబడుచున్న చెట్టుమ్రోడును యదార్థమగు స్వరూపమున గ్రహింపక భ్రాంతించే పురుషుడని చెప్పినపుడు

యోగౌణౌ భవతః. నాప్రసిద్ధవస్తుభేదస్య తస్యత్వన్యత్రాన్యశబ్దప్రత్య
యౌ భ్రాంతినిమిత్తావేవ భవతః, న గౌణౌ, యథా మందాంధకారే
'స్థాణురయ' మిత్యగృహ్యమాణవిశేషే పురుషశబ్దప్రత్యయౌ
స్థాణువిషయౌ. యథా వా, శుక్తికాయామకస్మాత్ 'రజతమిద'
మితి నిశ్చితశబ్దప్రత్యయౌ తద్వద్దేహాదిసంఘాతేఽహమితి నిరుప
చారేణ శబ్దప్రత్యయావాత్మానాత్మవివేకేనోత్పద్యమానౌ కథం
గౌణౌ శక్యౌ వదితుం. ఆత్మానాత్మవివేకినామపి పండితానామజా
విపాలానామివావివిక్తౌ శబ్దప్రత్యయౌ భవతః. తస్మాద్దేహాదివ్య
తిరిక్తాత్మాస్తిత్వవాదినాం దేహాదావహంప్రత్యయో మిథ్యైవ న
గౌణః. తస్మాన్మిథ్యాప్రత్యయనిమిత్తత్వాత్సశరీరత్వస్య సిద్ధం
జీవతోఽపి విదుషోఽశరీరత్వం।

పురషశబ్దము తజ్జన్య జ్ఞానముగూడ భ్రాంతియేగాని గౌణము
గాదు. అటులనే శుక్తియందకస్మాత్తుగ వాడబడు రజత శబ్ద
జ్ఞానములుగూడ భ్రాంతి మాత్రములే యగుచున్నవి. ఈ తీరు
ననే ఆత్మానాత్మలకు గలభేదమును గ్రహింపలేక పోవుటచే
సంభవించుచున్న దేహాది సంఘాతమునందు "అహం" అను
శబ్దప్రయోగము తజ్జన్య జ్ఞానముగూడ గౌణమని చెప్ప నెట్లు
సాధ్యమగును? ఆత్మానాత్మవివేకము గలపండితులకుగూడ,
మేకలను కాచుకొను పామరులకును వలె శబ్దప్రత్యయములకు
గల జ్ఞానభేదవివక్షణ లేకపోవుచున్నది. అందువలన దేహాము
కంటె వ్యతిరిక్తముగ నాత్మయనునది యున్నదని వారించు
వారికిగూడ దేహాదులయం దహం ప్రత్యయము మిథ్యగాని
గౌణముగాదు. అందువలన సశరీరత్వము మిథ్యాజ్ఞానముచే

తథా చ బ్రహ్మవిద్విషయా శ్రుతిః—'తద్యథా అహినిర్ల్వయనీ వల్మీకే మృతా ప్రత్యస్తా శయీతైవమేవేదం శరీరం శేతే అథాయమశరీరోఽమృతః ప్రాణో బ్రహ్మైవ తేజ ఏవే'తి (బృ. 4-4-7) 'సచక్షురచక్షురివ సకర్ణోఽకర్ణ ఇవ సవాగవాగివ సమనా అమనా ఇవ సప్రాణోఽప్రాణ ఇవే'తి చ స్మృతిరపి-'స్థితప్రజ్ఞస్య

గలుగుచుండ జ్ఞానియగువానికి జీవితకాలమునందే యశరీరత్వము సిద్ధమగుచున్నది.

అ॥ ఇట్లు యుక్తిచే నిశ్చితము చేయబడిన సశరీరత్వము యొక్క మిథ్యాజ్ఞాన నిమిత్తత్వము శ్రుతి స్మృతి సిద్ధము చేయుచున్నారు.

శ్రుతి బ్రహ్మవేత్తను గురించి ఈతీరున చెప్పుచున్నది. విడువబడిన పాముకుబుస మేరీతిన మృతమై పుట్టయందు పడియుండునో ఆతీరుననే జీవన్ముక్తుని యీశరీరము పడియుండును. శరీరాభిమాన రహితుడు అమృతుడు చేతనస్వరూపుడు నగు బ్రహ్మము స్వయం ప్రకాశస్వరూపుడగు చున్నాడు. (బృ. 4-4) నేత్రములు లేనివాడయినను నేత్రములున్నవానివలెను కర్ణములు లేకున్నను కర్ణములుగలవానివలెను, వాక్కు లేకున్నను వాగింద్రియము గలవానివలెను, అంతఃకరణము లేకున్నను నంతఃకరణము గలవాని వలెను, ప్రాణము లేకున్నను ప్రాణము గలవానివలె నున్నాడు. [మొదటి యుపమానముచే త్యక్తాభిమానత్వము స్ఫురించు

దేహాభిమానము మిథ్యాభిమానమగుట శ్రుతిస్మృతిసిద్ధము.

కా భా.షే' (గీ. 2,54) త్యాద్యా స్థితప్రజ్ఞలక్షణా విదుషస్సర్వప్రవృ
త్త్యసంబంధం దర్శయతి. తస్మాన్నావగతబ్రహ్మాత్మభావస్య యథా
పూర్వం సంసారిత్వం. యస్య తు యథాపూర్వం సంసారిత్వం
నాసావవగతబ్రహ్మాత్మభావ ఇత్యనవద్యం।

చున్నది. జీవన్ముక్తుడు శరీరమునందున్నను నద్దానియందు
అభిమానబుద్ధి లేనివాడగుచున్నాడని భావము. లోకదృష్టి
యందు చక్షురాది వ్యాపారమున్నను, పరమార్థమున నట్టి
వ్యాపారము లేనివాడని రెండవశ్రుత్యర్థము] స్థితప్రజ్ఞుని
లక్షణములను జెప్పు గీత 2-54 వాక్యము బ్రహ్మజ్ఞానికి నేవిధ
మగు ప్రవృత్తిసంబంధము లేకుండుటను చూపుచున్నది.
అందువలన బ్రహ్మాత్మభావమును బొందిన జీవన్ముక్తునికి
పూర్వమువలెనే సంసారిత్వముండనేరదు. పూర్వమువలెనే
సంసార మెవ్వనికిగలదో యతడు బ్రహ్మాత్మభావమును బొంది
నవాడు గాదనుటయు నిరాక్షేపణీయము.

అ॥ శ్రోతవ్యః మంతవ్యః నిధిధ్యాసితవ్యః అను బ్రహ్మా
ధిగమసాధనత్రయమును బోధించు పదత్రయమునందు వినబడు
చున్న తవ్యప్రత్యయములయొక్క అర్థబలముచే బ్రహ్మ
బోధక వాక్యములు విధిశేషవిషయములుగాని స్వార్థపర
ములుగావని చేయబడిన పూర్వపక్షమునకు సమాధానము
చెప్పబడినది. ఇప్పుడా పదత్రయము యొక్క పౌర్వాపర్య
మును బట్టి బ్రహ్మబోధకవాక్యములకు విధిశేషత్వమును
సాధించుటకై చేయబడిన పూర్వపక్షము నుపపాదించి సమా
ధానము చెప్పుచున్నారు.

యత్పునరుక్తం శ్రవణాత్పరాచీనయోర్మనననిదిధ్యాసనయోర్దర్శనాద్విధిశేషత్వం బ్రహ్మణో న స్వరూపపర్యవసాయిత్వమితి, తన్న. శ్రవణవదవగత్యర్థత్వాన్మనననిదిధ్యాసనయోః. యది హ్యవగతం బ్రహ్మాన్యత్ర వినియుజ్యేత భవేత్తదా విధిశేషత్వం, న తు తదస్తి, మనననిదిధ్యాసనయోరపి శ్రవణవదవగత్య

శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః అను బ్రహ్మదర్శనోపదేశవాక్యమునందు శ్రవణానంతరము మనననిదిధ్యాసనము లుదాహరింపబడుటవలన బ్రహ్మమునకు విధిశేషత్వమె సంప్రాప్తమగుచున్నదిగాని బ్రహ్మముయొక్క స్వరూపమును బోధించుట ఆవాక్యపర్యవసానము గాదన, [అనగా బ్రహ్మమునుగూర్చి శ్రవణము జేసినతరువాత మనననిదిధ్యాసలు చేయతగినవని యుపదేశించుటవలన శాస్త్రము బ్రహ్మమును వస్తుమాత్రముగ చెప్పక విధిశేషత్వముగనే చెప్పుచున్నది యని పూర్వపక్షాభిప్రాయమైన] అది సరి కాదు. మననినిధ్యాసనములకు బ్రహ్మజ్ఞానము పర్యవసానము. తెలిసికొనబడిన బ్రహ్మము మఱియొకచోట వినియోగింపబడినచో విధిశేషత్వమద్దానికి సంభవించును. బ్రహ్మమునకు మఱియొకచోట ప్రయోజనము కాన్పించుటలేదు. మనననిదిధ్యాసనములకుగూడ శ్రవణమునకువలెనే బ్రహ్మావగతియే ప్రయోజనము. బ్రహ్మమును బొందుటయే పరమపురుషార్థము. అంతకంటె స్పృహణీయతరమగుపదార్థము మఱియొకటిలేదు. బ్రహ్మావగతికి కర్మాచరణమునందుగాని యుపాసనమునందు

శ్రోతవ్యశ్రుతి విధిశేషము గాదు.

ర్థత్వాత్. తస్మాన్న ప్రతిపత్తివిధిశేషతయా శాస్త్రప్రమాణకత్వం బ్రహ్మణస్సంభవతీత్యతస్స్వతంత్రమేవ బ్రహ్మ శాస్త్రప్రమాణకం వేదాంతవాక్యసమన్వయాదితి సిద్ధం।

ఏవం చ సత్యథాతో బ్రహ్మజిజ్ఞాసేతి శాస్త్రారంభ ఉపపద్యతే. ప్రతిపత్తివిధిపరత్వే హి 'అథాతో ధర్మజిజ్ఞాసే'త్యేవారబ్ధత్వాన్న పృథక్శాస్త్రమారభ్యేత; ఆరభ్యమాణం చైవమారభ్యేత— అథాతః పరిశిష్టధర్మజిజ్ఞాసే'త్యథాతః క్రత్వర్థపురుషార్థయోర్జిజ్ఞాసే'తి (జై. 4-1-1) వద్బ్రహ్మాత్మైక్యావగతిస్తు అప్రతిజ్ఞాతేతి. తదర్థో

గాని వినియోగములేదు. కనుక విధిచే నియోగింపబడు మరి యొక ప్రయోజనమున కది యంగముకానేరదు. అందువలన కర్తవ్యవిధికివిషయమైన శాస్త్రము బ్రహ్మమును గూర్చి ప్రమాణముగాదు. [వేదాంతవాక్యము లన్నియు బ్రహ్మము నందే సమన్వయమగుటవలన] నవి స్వయముగా బ్రహ్మమును గూర్చి ప్రమాణము లగుచున్నవి యని సిద్ధమగుచున్నది.

అ. సమన్వయసూత్రార్థము నుపసంహరించుచున్నారు.

వేదాంతములు విధికి అంగములు గాక స్వతంత్రముగ బ్రహ్మమును బోధించినపుడే 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' యని బ్రహ్మను గూర్చి శాస్త్రము ప్రత్యేకముగ నారంభించుట సంభవించును. బ్రహ్మము కార్యవిధివిషయమే యయినచో 'అథాతో ధర్మజిజ్ఞాసా' యని కర్మశాస్త్ర మారంభ మగుటవలన ప్రత్యేకముగ మరి

వేదాంతములు బ్రహ్మమునందు స్వార్థములయినపుడే యీ శాస్త్రారంభము సమంజసము.